

# బుద్ధి వికసించిన వారి ప్రవర్తన



రచన:
బ్రహ్మర్షి
తటవర్తి వీర రాఘవరావు

# బుద్ధి వికసించిన వారి ప్రవర్తన



**రచన & ప్రచురణ: బ్రహ్మర్షి తటవర్తి వీరరాఘవరావు, B.Sc.,**

మొదటి ముద్రణ : ఏప్రిల్, 2026
ప్రతులు : 2,000

**వెల : రూ. 50/-**

**పుస్తకముల కొరకు :-**
**తటవర్తి వీరరాఘవరావు,**
**తటవర్తివారి వీధి, భీమవరం - 534 201.**
**సెల్ : 94901 71853, 9440309812**

# తటవర్తి రాజ్యలక్ష్మి గారి రచనలు

| | | |
|---|---|---|
| 1) మరోజన్మ | - | రూ.160/- |
| 2) సాధనలో స్థితులు | - | రూ.80/- |
| 3) జ్ఞానమాల | - | రూ.70/- |
| 4) దత్తాత్రేయుని 24 మంది గురువులు | - | రూ.70/- |
| 5) బుద్ధుని సూక్తులు | - | రూ.70/- |
| 6) జీవిత పరమార్థం | - | రూ.70/- |
| 7) అవిద్య అంటే? | - | రూ.70/- |
| 8) బుద్ధుని పంచశీలాలు | - | రూ.70/- |
| 9) ఆత్మ జ్ఞానం పొందలేకపోవడానికి కారణం? | - | రూ.70/- |
| 10) మనసుకు వున్న మూడు దోషాలు | - | రూ.60/- |
| 11) గురుపౌర్ణమి విశిష్ఠత | - | రూ.60/- |
| 12) మానవుడు యోగిగా ఎదగాలంటే? | - | రూ.60/- |
| 13) ఏది సరైన సాధన? | - | రూ.60/- |
| 14) పంచకోశాలు | - | రూ.60/- |
| 15) మనస్సు యొక్క స్థితులు | - | రూ.60/- |
| 16) ధార్మిక జీవితం అంటే? | - | రూ.60/- |
| 17) మానవుని కర్తవ్యాలు | - | రూ.50/- |
| 18) చిత్తవృత్తులు ఎలా ఏర్పడతాయి? | - | రూ.50/- |
| 19) చిత్తం శాంతిగా వుండాలంటే? | - | రూ.50/- |
| 20) ప్రీతి,భీతి, నీతి | - | రూ.40/- |
| 21) జీవితంలో విజయం సాధించాలంటే? | - | రూ.40/- |

**తటవర్తి వీరరాఘవరావు, రాజ్యలక్ష్మి గార్ల పుస్తకములు**
**వెబ్‌సైట్ నుండి డౌన్‌లోడ్ చేసుకొనుటకు**
**ఈ QR codesను google lens లో స్కాన్ చేయండి.**

| Telugu Books | English Books | Hindi Books | Kannada Books | Tamil Books |
|---|---|---|---|---|

# బుద్ధి వికసించిన వారి ప్రవర్తన ఎలా ఉంటుంది?

మానవులకు మూడు రకాల భవిష్యత్తులు ఉన్నాయి. అందుచేత మూడు రకాల భవిష్యత్తులలో ఉన్న జీవితం బాగుండాలి, ఎవరైనా సరే ఈ మూడు రకాల భవిష్యత్తు జీవితం గురించి ఆలోచించాలి.

సహజంగా లోకంలో ప్రస్తుత జీవితం యొక్క భవిష్యత్తు గురించి ఆలోచిస్తారు. కానీ ఇది ఒక్కటే సరిపోదు మీరు మరణించిన తర్వాత కూడా ఉంటారు. ఇప్పుడు శరీరంతో ఉంటారు, అప్పుడు శరీరం లేకుండా ఉంటారు, ఆ జీవితం కూడా బాగుండాలి. తర్వాత ఇంకొక జన్మ తీసుకుంటారు, అదీ బాగుండాలి.

ముందు ప్రస్తుతం ఉండే జీవితంలోని భవిష్యత్తు బాగుండాలి అంటే జీవించినంత కాలం దుఃఖం లేకుండా ఉంటే బాగున్నట్టు లెక్క!

దుఃఖము అంటే అనేక సమస్యల వల్ల కలిగే బాధే దుఃఖము అంటాము. ప్రతి ఒక్కరికీ ఆర్థిక సమస్యలు ఉంటాయి,ఆరోగ్య సమస్యలు ఉంటాయి, కుటుంబ సమస్యలు ఉంటాయి. సంసారంలో సమస్యలు ఉంటాయి, ఇరుగు పొరుగు వారితో ఉంటాయి, వార్ధక్యంలో ఉండే సమస్యలు ఉంటాయి. ఏ సమస్య ఉన్నా, వాడు దుఃఖంలో ఉన్నట్టే లెక్క! దుఃఖం ఉండకూడదు అంటే ఏ సమస్యా ఉండకూడదు. ఇవ్వాళ ఒక్కరోజు సమస్య లేకుండా ఉంటే సరిపోదు, మీ భవిష్యత్తులో కూడా ఏ సమస్య ఉండ కూడదు.

ఇవన్నీ చదువుతూ అర్థం చేసుకుని ఆచరణలో పెట్టగలిగితే చాలు బ్రహ్మాండంగా ఉంటుంది మీ భవిష్యత్తు. అంతేకాని మీ ఇష్టం వచ్చినట్టు జీవిస్తే మీ భవిష్యత్తు బాగోదు, మీరు కోరుకున్నట్టు ఉండదు, మీ భవిష్యత్తు మీరు చేసుకున్న దాన్నిబట్టి ఉంటుంది.

జీవితం బాగుండాలి అంటే ఎంతసేపూ హిందువులు పూజ చేసి ప్రార్థిస్తారు, క్రిస్టియన్లు ప్రార్థన చేసి ప్రార్థిస్తారు, ముస్లింలు నమాజు చేస్తారు. ఈ ధ్యానం లోకి వచ్చిన వాళ్ళు సంకల్పాలు పెడుతున్నారు. వారు పూజ చేసి

కోరుకుంటే, వీరు సంకల్పం పెట్టి ధ్యానం చేస్తున్నారు. సంకల్పం అంటే కోరిక అంటే కోరికతో ధ్యానం చేస్తున్నారు.

కాని ఎటువంటి పరిస్థితుల్లో కోరికలు తీరవు. ఆ కోరికనే సంకల్పం అంటారు. నీకు రోగం ఉంటే రోగం తగ్గాలని సంకల్పం పెట్టుకో! మీ అమ్మాయికి పెళ్లి అవ్వాలంటే సంకల్పం పెట్టుకో అని కౌన్సిలింగ్‌లు చేస్తారు. ఇవే కర్మల వల్ల వచ్చినవి కాబట్టి కర్మ విపాక చేయండి కర్మలు పోతాయి అంటారు. కాని కర్మ విపాక చేస్తే కర్మలు ఎలా పోతాయి? కర్మ పోవాలి అంటే శ్రీకృష్ణుడు "జ్ఞానాగ్ని దగ్ధ కర్మాణం" అని చెప్పారు అంతేకాని కర్మ విపాక చేస్తే కర్మలు పోతాయని భగవద్గీతలో ఎక్కడా చెప్పలేదు. అలాగే మనీ మెడిటేషన్ చేస్తే డబ్బు వస్తుందా? ఊరికే ఆకర్షించడానికి చెప్తారు.

ఏ సమస్యలో నుంచి మీరు బయట పడాలన్నా, పరిష్కరించు కోవాలన్నా ముందు మీరు మీ బుద్ధి వికసింప చేసుకోవాలి. బుద్ధి వికసించ కుండా మీరు ఏ సమస్యలో నుంచి బయటపడలేరు.

అసలు సమస్యలు ఎందుకు వస్తున్నాయి? అనే ప్రశ్న వేసుకోవాలి. సమస్యలు ఇంతకు ముందు మీరు చేసుకున్న కర్మలని బట్టి వస్తాయి. చెడు కర్మలు, పాపకర్మలు చేస్తూ అధర్మంగా ప్రవర్తిస్తే, కష్టాలు, సమస్యలు వస్తాయి.

మరలా కొంచెం ఆలోచించండి సమస్యలు తెచ్చేటువంటి అలాంటి కర్మలు ఎందుకు చేస్తున్నారు? అటువంటి కర్మలు చేయకపోతే కష్టాలురావు కదా?

ఈ కర్మలు ఈ శరీరంతోనేగా చేశారు, గమనిస్తే అందరి శరీరాలు ఒకటే పని చేయడం లేదు. కొంతమంది శరీరాలు కోడిని చంపుతున్నాయి, కొంతమంది శరీరాలు కోడిని రక్షిస్తున్నాయి. ఆ శరీరం అలా ఎందుకు చేస్తుంది? ఈ శరీరం ఇలా ఎందుకు చేస్తుంది? అంటే శరీరం ఏ పని చేసినా దానికి కారణం మనసు, మనసు ఎలా చెప్తే శరీరం అలా చేస్తుంది. మరి కొంతమంది మనసు ఈ శరీరం చేత మంచి పని చేయిస్తుంది, కొంతమంది

మనసు ఈ శరీరం చేత పాపాలు, తప్పులు, హింస చేయిస్తుంది. అలా మనసు ఎందుకు చేస్తుంది?

అంటే చెడు మనసు, ఈ శరీరంతో చెడ్డ పనులు చేయిస్తుంది, మంచి మనసు ఈ శరీరంతో మంచి పనులు చేయిస్తుంది. మీరు చెడ్డ పనులు చేస్తున్నారు అంటే కారణం చెడు మనసు. అందుచేత ఇప్పుడు నువ్వు చెడు పనులు చేయకుండా ఉండాలంటే చెడు మనసును మంచి మనసుగా మార్చుకోవాలి.

మరి చెడు మనసు మంచి మనసుగా మారాలి అంటే రెండు పనులు చేయాలి అవి?

1. "శ్వాస మీద ధ్యాస" ఉంచి తీవ్ర ధ్యాన సాధన చేయాలి.
2. సాత్వికమైన శాకాహారం తీసుకోవాలి.

ఈ రెండూ  చేస్తే కొన్ని నెలలలో మనసులో ఉన్న చెడు అంతా పూర్తిగా పోయి మనసు శుద్ధమవుతుంది. అంటే మంచిగా మారుతుంది, పవిత్రం అవుతుంది. అటువంటి మనసు మీ చేత చెడు పనులు చేయించదు. మీరు  చెడు చెయ్యకపోతే కష్టాలు రావు, కష్టాలే లేకపోతే మీ భవిష్యత్తు బాగున్నట్టేగా! అంతేకాదు మంచి మనసు అయితే బుద్ధి వికసిస్తుంది. గుర్తుంచుకోండి బుద్ధిలో రెండు రకాలు ఉన్నాయి, సద్బుద్ధి, దుర్బుద్ధి.

సద్బుద్ధి అంటే మంచి మనసు, దుర్బుద్ధి అంటే చెడు మనసు. బుద్ధి అందరికీ ఉంటుంది. చెడ్డ పనులు చేసే వాడికి ఉంటుంది, మంచి పనులు చేసే వాడికి ఉంటుంది. ఏది ఏమైనా సరే నిర్ణయించేది మాత్రం బుద్ధి అని గుర్తుపెట్టుకోండి.

మీరు ఆ పని చేయాలా? చేయకూడదా? అంటే కోడిని తినాలా? తినకూడదా? ఊగిసలాడినప్పుడు నిర్ణయించేది బుద్ధి.

మంచి బుద్ధి అయితే  కోడిని తినొద్దు అంటుంది, చెడ్డ బుద్ధి పర్లేదు బలం వస్తుంది తిను అంటుంది. మానవులు బుద్ధి ఎలా చెప్తే అలా చేస్తారు,

కానీ నువ్వు చేసిన దాన్ని బట్టి ఫలితం ఉంటుంది.

కోడిని తింటే కష్టాలు వస్తాయి, రోగాలు వస్తాయి, తినకపోతే రావు. అంటే ఈ కష్టాలు, రోగాలు బుద్ధిని బట్టి ఆధారపడి ఉందని తెలుసుకోండి.

అందుచేత మీ జీవితం బాగుండాలి, కష్టాలు రాకూడదు, మీ భవిష్యత్తు బాగుండాలి అంటే బుద్ధిని వికసింప చేసుకోవాలి. చూడండి గులాబీ పుష్పం వికసించింది అనుకోండి చూడటానికి అందంగా ఉంటుంది, పరిమళాలు వెదజల్లుతుంది, ఆనందం కలిగిస్తుంది.

అలాగే వికసించని పుష్పాన్ని "మొగ్గ" అంటారు. మొగ్గ పుష్పం అంత అందంగా ఉండదు, పరిమళాలు ఉండవు. అలాగే మీ బుద్ధి వికసిస్తే అది పుష్పంలా అందరికీ ఉపకారం చేస్తూ ఉంటుంది. అంతేకాదు బుద్ధి వికసిస్తే చేయకూడని పనులు చేయరు, చేయవలసినవే చేస్తారు.

చేయకూడని పనులు చేయకపోవడం వల్ల కష్టాలు రావు, చేయ వలసిన పనులే చేయడం వల్ల అంతా లాభమే, అంతా భోగమే. మరి వాళ్ళ భవిష్యత్తు ఎందుకు బాగుండదు? ఇప్పుడు చెప్పండి మీ భవిష్యత్తు బాగుండాలి అంటే బుద్ధి వికసింప చేసుకోవాలి అని తెలుసుకోండి.

కర్మ ఎన్నాళ్ళు అనుభవించాలో అన్నాళ్ళు అనుభవిస్తే ఆ కర్మ తీరిపోతుంది, అప్పుడు రోగం ఉండదు, కష్టం ఉండదు, సమస్య ఉండదు. చూడండి ఒకడు తప్పు చేశాడు, మూడు నెలలు జైల్లో పెట్టారు. మూడు నెలల లోపులో బయటికి వద్దామంటే కుదరదు. మూడు నెలలు అయిపోతే వాళ్ళే పంపేస్తారు, భోజనం కూడా పెట్టరు.

చేసిన కర్మకు శిక్ష పడితే కష్టం అంటారు, అంటే అది భగవంతుడు వేసిన శిక్ష. సృష్టి నియమం ప్రకారం ఎంత కర్మ చేసారో దానికి శిక్ష ఎన్నాళ్లు పడిందో మీకు తెలియదు. కానీ శిక్ష అనుభవించడం పూర్తి అవుతే ఆటోమేటిక్గా బయట పడతారు.

మీరు ఇంతకుముందు ఏదో పాపకర్మ చేశారు శిక్ష పడింది, ఆరు

మాసాలో, తొమ్మిది మాసాలో, సంవత్సరమో పడింది. అంటే కష్టం వచ్చింది, కష్టం వచ్చినప్పుడు ఏం చేస్తారు? దాని నుండి బయటపడాలని చూస్తారు.

అంతకు ముందు అన్నీ చూశారు ఎక్కడా పని అవ్వలేదు. ఎవడో చెప్పాడు కర్మ విపాక ధ్యానంలో కూర్చో మీ కష్టం పోతుంది అన్నాడు. వెళ్లి కూర్చుంటారు ఓ పది రోజులు, 15 రోజులు కూర్చునే సరికి వాడికి అది తగ్గిపోయింది. నేను ఎన్నాళ్ళ నుంచో బాధపడుతున్నాను, నాకు తగ్గలేదు కానీ ఇక్కడికి రాగానే పోయింది అంటారు. చూస్తే వీడికి పోయింది, కానీ వీడు ప్రక్కనే ఇంకొకడు కూర్చున్నాడు వాడికి బాధ తగ్గదు. కారణం వాడి కర్మ ఇంకా పోలేదు.

అప్పుడు వాడు వెళ్ళి ఆ మాస్టర్ని అడుగుతాడు, వాడికి పోయింది నాకు పోలేదు అని. అప్పుడు ఆ మాస్టారు వాడు సరిగా చేశాడు, నువ్వు సరిగా చేయలేదు అనే వంక పెడతాడు. అంటే వాడి కర్మ అక్కడితో అయిపోయింది, తగ్గింది. ఇది తెలియక ఆ మాస్టర్ గొప్పతనం అనుకుంటారు.

సంకల్పం పెట్టిన వాళ్ళందరికీ తగ్గిపోతుందా? ఒకళ్ళకో, ఇద్దరికో తగ్గుతుంది. ఎందుకు తగ్గింది? కర్మ తీరిపోయింది కాబట్టి, మిగతా వాళ్ళకి ఎందుకు తగ్గలేదు? వాళ్ళ కర్మ ఇంకా ఉంది. ఆ మాస్టర్లు ఏం చేస్తారంటే తగ్గిన వాళ్ళని పిలిచి నీ అనుభవాలు చెప్పు అంటారు. ఎన్నో రోజుల నుంచి నేను తిప్పలు పడుతున్నాను, నేను అక్కడికి వెళ్లాను, ఇక్కడికి వెళ్ళాను, వాడిని పట్టుకున్నాను నాకు తగ్గలేదు. ఇక్కడికి వచ్చి సంకల్పం పెట్టి ధ్యానం చేశాను నాకు తగ్గిపోయింది అంటారు.

చూసేవారు, వాడు కరెక్ట్ గా చేశాడు తగ్గింది, నేను చేయలేదేమో అందుకే నాకు తగ్గలేదు అనుకుంటారు. అప్పుడు ఆ మాస్టర్ నువ్వు గట్టిగా సంకల్పం పెట్టుకో అంటారు.

ఆలోచించండి! ఆస్ట్రల్ సర్జరీ ఒక క్లాసులోనే వీడికి సర్జరీ అయిపోతే! ఇక హాస్పిటల్‌కి వెళ్ళి లక్షలు ఖర్చుపెట్టడం ఎందుకు? హాస్పిటల్ కి వెళ్ళి

ఫ్రీగా అందరికీ చేయించవచ్చుగా? ఎందుకు చేయించరు? అసలు క్లాసులో మటుకు అందరికీ తగ్గిందా? ఏదో ఇద్దరికో ముగ్గురికో  తగ్గింది, కాని మిగతా వాళ్ళకి ఎందుకు తగ్గలేదు? ఎంతసేపు తగ్గిన వాళ్ళని స్టేజి ఎక్కించి మాట్లాడిస్తే అదే తీసుకుంటారు. కానీ 300 మంది కూర్చుంటే ముగ్గురికి తగ్గింది 297 మందికి తగ్గలేదు. వీళ్ళందరికీ ఎందుకు తగ్గలేదు అన్న ప్రశ్న వేసుకోరు. దీన్ని ప్రచారం చేస్తారు. ఇన్ని రకాలుగా ఆలోచించే శక్తి మీకు ఉండాలి.

ఆ శక్తి ఉండాలంటే ముందు బుద్ధిని పెంచుకోవాలి, బుద్ధి లేకుండా మీకు ఏమీ అర్థం కాదు, అంతా గందరగోళం, ఎవడు ఏది చెప్తే అది నమ్ముతారు.  బుద్ధి ఉన్నవాడు ఎవరు ఏది చెప్తే అది నమ్మడు.  బుద్ధి ఉన్నవాడికి వివేకం ఉంటుంది అంటే ఆలోచించగల శక్తి ఉంటుంది, అందుచేత ఆలోచిస్తాడు, ప్రశ్నించు కుంటాడు, సమాధానం  రాబట్టు కుంటాడు.

అప్పుడు ఎవరు చెప్పినా గుడ్డిగా నమ్మడు, ఒకడి మీద ఆధార పడడు. ఎంతసేపు తన వివేకం మీద, తన విచక్షణ జ్ఞానం మీద ఆధారపడతాడు. అంతేకాదు వాడు చెప్పేది తప్పు అని కూడా వాడికి అర్థం మవుతుంది.

అందుకే బుద్ధి వికసింప చేసుకోవాలి, బుద్ధి వికసిస్తేనే మీ భవిష్యత్తు బాగుంటుంది, బుద్ధి వికసించిన వాడి లక్షణాలు కొన్ని తెలుసుకుందాం

బుద్ధి ఉన్నవాడు ప్రతీ దానికోసం వెంపర్లాడడు, తాపత్రయపడడు, ఆశపడడు. బుద్ధి ఉన్నవాడు ఒక పని చేస్తే దాని వల్ల వచ్చే లాభం ఏమిటో! నష్ట మేమిటో తెలుసుకుని ఉన్నవాడు.

అంటే  బుద్ధి ఉన్నవాడికి ఈ ధ్యానం చేస్తే వచ్చే లాభం ఏమిటో తెలుసు, బుద్ధి లేని వాడికి తెలియదు. అందుచేత ఆ బుద్ధి ఉన్నవాడు క్రమశిక్షణగా కూర్చుంటాడు. బుద్ధి లేని వాడికి ధ్యానం చేస్తే ఏం వస్తుందో తెలియదు.

బుద్ధి ఉంటే వారంతా ధ్యానంలో కూర్చున్నారు, నేను కూడా కూర్చోవాలి అని అనుకుంటాడు. అలా  అనిపించడం లేదు అంటే  వాడికి

బుద్ధి లేదు అని లెక్క.



బుద్ధి గురించి విదురుడు ఏమన్నాడంటే?

1.ఏదైనా కోల్పోతే బాధ పడడు, వస్తే సంబరపడడు.

2.సమయాన్ని వృధా చేయడు, ఏ పనికి ఎంత సమయం అవసరమో అంత సమయమే తీసుకుంటాడు.

మీరు భోజనానికి వెళ్ళారు, భోజనం చేయడానికి ఎంత సేపు పడుతుందండి? పది నిమిషాలు, లేకపోతే 15 నిమిషాలు, కానీ గంటన్నర అయినా రారే అంటే దాని అర్థం? అసలు వాళ్ళు దేనికి వచ్చారు? ధ్యానం కోసం. మరి వస్తే అది వదిలేసి ఏదో ఒకటి చేస్తున్నారు.

3. స్త్రీ లోలత్వం,మద్యపానం, జూదం మొదలైన వాటికి దూరంగా ఉంటాడు.

ఇక్కడికి దేనికి వచ్చారు? ధ్యానం చేయడానికి, జ్ఞానం పెంచుకోవడానికి. బుద్ధి లేని వాడు వచ్చి కూడా ఏ అమ్మాయి అందంగా ఉంది, ఏ అమ్మాయికి లైన్ వేయాలి, ఎలా పడగొట్టాలి ఈగోలే. చెప్పిన దానిమీద దృష్టి ఉండదు, ఎందుకు అంటే బుద్ధి లేదు.

4.సంపద వృధా చేయడు సరైన రీతిలో వినియోగించుకుంటాడు. డబ్బును వృధాగా ఖర్చు పెట్టడు.

కాని డబ్బు వల్ల లాభం కలిగే దానికి ఖర్చు పెడతాడు. ఊరికే దానికి దీనికి ఖర్చు పెట్టడు, జ్ఞాన వంతమైన పుస్తకాలకి డబ్బు వినియోగిస్తాడు. ఆ పుస్తకాలు వాడిలో జ్ఞానాన్ని కలిగిస్తాయి, బుద్ధిని వికసింప చేస్తాయి, సరైన మార్గాన్ని చూపిస్తాయి. అనవసరమైన వాటికి ఖర్చు పెట్టడు, లగ్జరీకి, విలాసాలకి

ఖర్చుపెట్టడు, వ్యర్థంగా డబ్బును ఖర్చు చేయడు.

నాకు చిన్నప్పటినుంచి సినిమాలమీద ఆసక్తి ఉండేది కాదు. ఆ డబ్బుని లోక కళ్యాణానికి ఉపయోగించవచ్చు అని అనుకునే వాడిని. ధ్యానంలోకి వచ్చాక పుస్తకాలు ప్రింట్ చేసి తక్కువ రేటులో ఇవ్వాలని ఉండేది.

బుద్ధి ఉన్నవాడు డబ్బుని కూడా ఆదా చేస్తాడు, సరైన దానికి ఖర్చు పెడతాడు. తాను ఆత్మ అన్న సంగతి తెలుసుకుంటే ఆత్మకి లాభించే ఖర్చులే పెడతాడు. దేహానికి లాభించే ఖర్చులు పెట్టడు. మీ బుద్ధి వికసిస్తే మీకు ఎవడూ ఏమీ చెప్పక్కర్లేదు, సలహా ఇవ్వక్కర్లేదు అన్ని మీకే తెలుస్తాయి.

మూడు రకాల భవిష్యత్తులు బాగుండాలంటే ముందు బుద్ధి బాగుండాలి. అందుచేత "బుద్ధి ఉన్న వారి యొక్క ప్రవర్తన ఎలా ఉంటుంది?" అన్న దానికి మరికొన్ని విషయాలు చెప్పుకుందాం.

ఏది తప్పు? ఏది ఒప్పు? అన్నది బుద్ధి ఉన్నవాడికి తెలుస్తుంది.

ఉదయం నుంచి రాత్రి దాకా మీరు చేసే పనులు ఎన్నో ఉంటాయి. మరి ఇందులో చేయవలసినవి కొన్ని ఉంటాయి - చేయకూడనివి కొన్ని ఉంటాయి. కాని చేయవలసినవి ఏమిటో బుద్ధి ఉన్నవాడికి బాగా తెలుస్తుంది, ఆ పనే చేస్తాడు. అంతేకాదు ఏది తప్పు - ఏది ఒప్పు, ఏది అన్యాయము - ఏది న్యాయము అన్న విచక్షణా జ్ఞానం ఉంటుంది. అంతేకాదు ఏది ధర్మం- ఏది అధర్మము, ఏది నీతి - ఏది అవినీతి అన్నది బాగా అర్థమవుతుంది. అందుచేత చేయకూడనివి చేయడు-చేయవలసింది చేస్తాడు.

చూడండి ఈ ధ్యాన మార్గంలోకి వస్తే మాంసం తినొద్దు అంటారు. కారణం అది ఒక జీవి, దాన్ని మనం చంపకూడదు, మనలాగే దానికి ప్రాణం ఉంది, వాటిని మనం బాధించకూడదు, హింసించకూడదు అని చెప్తూ ఉంటారు. అలా చెప్పినప్పుడు కొంతమంది మానేస్తారు, కొంతమంది చెప్పినా వినరు. అంటే కొంతమంది అర్థం చేసుకుంటారు, కొంతమంది అర్థం చేసుకోలేరు.

కొంత మందే ఎందుకు అర్థం చేసుకుంటున్నారు అంటే వారి బుద్ధి

కొంచెం పని చేసిందని లెక్క. మరి చాలా మంది చెప్పినా మారడం లేదు అంటే వారి బుద్ధి పనిచేయడం లేదు. వారు అసలు ఈ ధ్యాన మార్గంలోకి కూడా రారు. కొద్దిగా బుద్ధి పనిచేసే వాళ్ళే ఈ ధ్యాన మార్గంలోకి వస్తారు, అందుచేత బుద్ధి వికసింప చేసుకుంటే మీరు తప్పులు చెయ్యాలనుకున్నా చేయరు, బుద్ధి వికసించకపోతే చెయ్య కూడదనుకున్నా చేసేస్తారు. అలా చేయడం వల్ల దాని ఫలితంగా భవిష్యత్తులో కష్టాలు వస్తాయి.

ఈరోజు తప్పు చేస్తే ఈ రోజే కష్టం రాదు, ఈ రోజు కోడి తిన్నంత మాత్రాన ఈరోజు కష్టాలు వస్తాయా? అంటే రావు. కారణం పాపం పండాలి, అలా పండడానికి టైం పడుతుంది. అందుచేత ఇప్పుడు తింటాడు, భవిష్యత్తులో కష్టాలు తెచ్చుకుంటాడు. అప్పుడు భవిష్యత్తు దుర్భరంగా ఉంటుంది. అందుచేత భవిష్యత్తు బాగుండాలి అంటే బుద్ధి వికసింప చేసుకోవాలి.

6. బుద్ధి ఉన్నవాడు ఎవరు మిత్రుడు? – ఎవరు శత్రువు? అన్నది తెలుసుకోగలుగుతాడు.

ఎవరైనా గొడవలు పడుతూ ఉంటే, తన తెలివి తేటలతో తన బుద్ధితో వాటిని పరిష్కరిస్తాడు. మీరు తెనాలి రామకృష్ణుడి కథలు చదువుకున్నారు. ఎలాంటి చిక్కు సమస్య ఆయన దగ్గరికి తీసుకొచ్చినా పరిష్కరిస్తారు. కారణం ఆయన అపారమైన బుద్ధిశాలి, తన సమస్యను పరిష్కరించుకోవడమే కాదు, ఇతరుల సమస్యలు కూడా పరిష్కరించ గలిగేవాడు. అందుచేత ఎవడైనా సరే ఖచ్చితంగా బుద్ధి వికసింప చేసుకోవాలి.

7. అంతే కాదు సామ, దాన, భేద, దండోపాయాలు ఎప్పుడు ఏది ప్రయోగించాలో ప్రయోగించగల నేర్పరి బుద్ధి ఉన్నవాడు.

ఒకరి విషయంలో సౌమ్యంగా, ఇంకోకరి విషయంలో కఠినంగా, లేకపోతే ఇంకోకరి విషయంలో దండోపాయం ఉపయోగిస్తాడు.

గట్టిగా ఎవరికి చెప్పాలి? మెల్లిగా ఎవరికి చెప్పాలి? ఏ టైంలో చెప్పాలి? ఎలా చెప్పాలి? అనే నేర్పరితనం బుద్ధి ఉన్నవాడికి ఉంటుంది.

ఒకచోట ఉపయోగించవలసింది ఇంకోచోట ఉపయోగించడు. ఎక్కడ ఏది ఉపయోగించాలో ఉపయోగించే నేర్పరితనం ఉన్నవాడు. అందుచేత బుద్ధిని వికసింప చేసుకుంటే ఎన్ని రకాల లాభాలో చూడండి. మీ పిల్లల విషయంలో, ఇరుగుపొరుగు వాళ్ళ విషయంలో, లేకపోతే ఎక్కడైనా సరే, తన నేర్పరితనంతో మార్పు తీసుకొస్తారు దారిలోకి తీసుకురాగలరు.

8.అంతే కాదు బుద్ధి ఉన్నవాడు పెద్దలను, జ్ఞానులను గౌరవిస్తాడు. వారి సాంగత్యంలో ఉంటాడు, వారితో స్నేహం చేస్తాడు.

వాడికి తెలుసు వీడు జ్ఞాని. ఇటువంటి వాడితో ఉంటే మనకి మేలు చేకూరుతుంది, లాభం కలుగుతుంది, అన్న సంగతి బుద్ధి ఉన్న వాడికి. తెలుస్తుంది, అందుచేత వారిని గౌరవిస్తాడు, వారితో స్నేహం చేస్తాడు.

మీరు చూడండి 2013లో టీవీ9 పత్రిగారి మీద ఎన్నో లేనిపోనివన్నీ చెప్పాడు. చెప్తే చాలామంది పత్రిగారికి దూరం అయిపోయారు, కాని నేను, మా మేడం అలాంటివేమీ పట్టించుకోలేదు, ఆయన్ని వదల్లేదు. మాకు తెలుసు ఆయన అపార జ్ఞాన సంపన్నుడు, అంతటి జ్ఞానం బయట ఎక్కడ వెతికినా దొరకదు. అందుచేత ఆయన చెప్పేదే మాకు కావాలి అని మేము ఆయన్ని వదలలేదు కాబట్టి ఇప్పుడు ఈ స్థాయికి వచ్చాము.

కాని ఆయనకి దూరమైన వాళ్ళు ఎంతో నష్టపోయారు, వారు చాలా జన్మలు ఎత్తాలి, అంతటి గొప్ప గురువు దొరికితే ఆయన్ని దూరం చేసుకోవడమే కాదు, ఆయన ఇచ్చిన ఈ గొప్ప సాధనని కూడా వదిలేశారు, కానీ బుద్ధి ఉన్నవాడు వదలరు. గురువు చెప్పినట్టు నడుచుకుని కచ్చితంగా జీవితంలో ఎంతో లాభం పొందుతాడు. బుద్ధి లేకపోతే ఎవరికి జ్ఞానం ఉందో – ఎవరికి జ్ఞానం లేదో, ఎవడు మేధావో – ఎవడు మూర్ఖుడో అర్థం కాదు. అందుచేత ఎవరి సాంగత్యం చేయాలో తెలియక, చేయకూడని సాంగత్యం చేస్తాడు, నష్టపోతాడు.

కాస్త బుద్ధి వుంటే జ్ఞానుల యొక్క సాంగత్యం చేస్తాడు, జీవితంలో

ఎంతో లాభం పొందుతాడు. అందుకే నేను ప్రతి ఒక్కరికి  ముందు బుద్ధి వికసింప చేసుకుని తర్వాత ఏ పనైనా చెయ్యండి అంటాను.

బుద్ధి వికసించక పోతే ఏమీ లాభం లేదు.  కనీసం జ్ఞానం సంపాదించక పోయినా పర్వాలేదు, బుద్ధి అయినా వికసింప చేసుకోండి అని చెప్తాను. కాని అది అంత తేలికైన పని కాదు, ఎంతో కష్టపడాలి, ఎంతో సాధన చేయాలి, ఎన్నో నియమాలు పాటించాలి. అవన్ని చేస్తేనే బుద్ధి వికసిస్తుంది,  మీ తెలివితేటలు బాగా పెరుగుతాయి.

బుద్ధి ఉన్నవాడికి ఎవరు పండితుడు, ఎవరు జ్ఞానో తెలుసు కోగలుగుతాడు, వారి స్నేహాన్ని కోరుకుంటాడు, వారి సాంగత్యంలో ఉండే ప్రయత్నం చేస్తాడు.

9. మాటలు జాగ్రత్తగా మాట్లాడడం అన్నది కూడా బుద్ధి ఉన్నవాడి లక్షణం. ఎందుచేతనంటే బుద్ధి ఉన్నవాడికి మాట్లాడే మాట కూడా కర్మకిందే లెక్క అని తెలుసు. అందుచేత  పొరపాటు మాట్లాడితే ఒక పాప కర్మ తయారు చేసుకుంటారు, ఎందుకు అటువంటి కర్మ తయారు చేసుకోవాలి అని  జాగ్రత్తగా మాట్లాడతాడు.

మాట్లాడేటప్పుడు చాలా జాగ్రత్తగా మాట్లాడండి, నోరు జారొద్దు అంటారు  పెద్దలు. “కాలు జారినా వెనక్కి తీసుకోగలరు కానీ నోరు జారితే వెనక్కి తీసుకోలేరు”. ఎందుచేతనంటే ఇక్కడ నోరు జారితే అక్కడ రికార్డు అయిపోతుంది. అయ్యో పొరపాటున అయిపోయింది అని అక్కడ  అకౌంట్లో పడిపోయిన కర్మ వెనక్కి తీసుకోవడానికి వీలులేదు, అందుచేత నోరు జార కూడదు.

బుద్ధి పెంచుకోనివారికి  అసలు ఆమాటల్లో తేడా కూడా తెలియదు. ఏది అబద్ధమో – ఏది అసత్యమో తెలియదు ఊరికే మాట్లాడేస్తూ ఉంటారు. అలా తెలియకుండా ఎన్నో అబద్దాలు మాట్లాడేస్తూ ఉంటారు.

అబద్ధము:– అంటే  మాట ఇచ్చి,  దానికి బద్ధుడై ఉండకపోతే

దాన్ని అబద్ధము అంటారు. నిన్ను ఎవడో వచ్చి ఓ పదివేలు ఇవ్వు వారం రోజుల్లో ఇస్తాను అన్నాడు. సరే నువ్వు 10,000 ఇచ్చావు, వారం తర్వాత అసలు నువ్వు ఎక్కడ ఇచ్చావు అంటే అబద్ధం ఆడినట్టే. అబద్ధమే పాపం అందు చేత చాలా జాగ్రత్తగా మాట్లాడాలి.

10. బుద్ధి ఉన్నవాడు అబద్ధం ఆడడు, ఇచ్చిన మాట నిల బెట్టుకుంటాడు.

ఇది నేను పత్రి గారి దగ్గర చూశాను, ఆయన మాట ఇవ్వరు, ఇస్తే మాట నిలబెట్టు కుంటారు. ఎవరైనా మా ఇంటికి రండి, మా ఊరు రండి అన్నప్పుడు తొందరగా మాట ఇవ్వరు, ఒకవేళ ఇస్తే ఎప్పటికైనా ఆ మాట నిలబెట్టు కుంటారు. అది బుద్ధి అపారంగా ఉన్నవాడి లక్షణం. అందుచేత మీరు మాట తప్పేటట్టు అయితే మాట ఇవ్వకండి.

మన సొసైటీలో చాలామంది క్లాస్ కి వస్తాను అని మాట ఇస్తారు, ఆఖరి సమయంలో నాకు ఆ పని వచ్చింది, ఈ పని వచ్చింది, నేను రాలేను అని చెప్తారు. పాపం వాళ్ళు ఎన్నో ఏర్పాట్లు చేసుకుంటారు, వీడు వెళ్ళకపోతే వారు నిరుత్సాహపడతారు, ఎంతోమందిని నిరుత్సాహపరిచిన వాడు అవుతారు.

కాని బుద్ధి ఉన్నవాడు మాట ఇవ్వడు, ఇస్తే తప్పడు. అందుకే నేను ఎక్కడికైనా వస్తాను అంటే కచ్చితంగా వెళ్ళి తీరుతాను. మా కుటుంబంలో ఫంక్షన్స్ అయినా మానేస్తాను కానీ, క్లాసులు ఎగ్గొట్టడం అన్నది లేదు.

ఇంట్లో ఫంక్షన్స్ సడన్గా వస్తాయి, వాటి కోసం క్లాసులకు వెళ్ళక పోతే వారు నిరుత్సాహపడతారు, వాళ్ళ డబ్బు వృథా అవుతుంది. అందుచేత ముందే రాను అంటే వారు ఎవరో ఒకరిని పిలుచుకుంటారు.

అందుచేత ఏదైనా సరే మాట ఇచ్చేటప్పుడు చాలా జాగ్రత్తగా ఉండాలి, మాట తప్ప కూడదు, బుద్ధి ఉన్నవాడి లక్షణం మాట ఇవ్వడు, ఇస్తే ఖచ్చితంగా నెరవేరుస్తాడు. మీరు మాట తప్పితే మీకు బుద్ధి లేదు అని తెలుసుకోండి. చాలామంది మాటే కదా? అనుకుంటారు కాని అది పాపం అని తెలుసుకోండి.

11.అలాగే బుద్ధి ఉన్నవాడు మాటకన్నా మౌనం బంగారం అని తెలుసుకుంటాడు.

కొన్ని కొన్ని సంఘటనలు జరుగుతూ ఉంటాయి, ఆ సంఘటనలు జరిగేటప్పుడు అడిగిన దానికి సమాధానం చెప్పలేరు. చెప్పకపోతే ఒక గొడవ, చెప్తే ఇంకో గొడవ,అలాంటి సందర్భాలు వస్తాయి. అప్పుడు బుద్ధి ఉన్నవాడు మౌనంగా ఊరుకుంటాడు.

ఇది నేను పత్రి గారి దగ్గర తెలుసుకున్నాను. కొన్ని కొన్ని విషయాలు అడిగినప్పుడు ఆయన ఏం చెప్పడు ఊరుకుంటాడు. మీరు ఊరుకోరు, నోటికి వచ్చింది వాగేస్తారు, అది కొంచెం ఇబ్బందులు తీసుకొస్తుంది. కాని బుద్ధి ఉన్నవాడికి మౌనంగా ఉండగలిగే శక్తి ఉంటుంది. ఇబ్బందికర పరిస్థితులు వచ్చినప్పుడు మౌనంగా ఉంటాడు. దీనికి మనవారు కొన్ని కథలు చెప్తూ ఉంటారు.

నీతి కథ : ఓ వేటగాడు ఓ లేడిని తరుముకుంటూ వస్తున్నాడు. ఆ లేడి పరిగెత్తుతూ, పరిగెత్తుతూ ఒక ముని ఉన్న ఆశ్రమంలోకి వచ్చింది. వచ్చి అక్కడే కనబడకుండా దాక్కుంది, ఇది ఆముని చూశాడు. కాసేపటికి ఆ వేటగాడు వచ్చాడు, ఆ మునిని అడిగాడు ఏమండీ ఇటువైపు ఒక లేడి వచ్చింది చూశారా అన్నాడు. ఆ ముని మాట్లాడడం లేదు, చూసానని చెప్పడు, చూడలేదని చెప్పడు. మీరు ఎందుకు మాట్లాడరు అని గట్టిగా అడిగాడు వేటగాడు. అయన "చూసిన కళ్ళు చెప్పలేవు, మాట్లాడగలిగిన నోరు చూడలేదు ఏం చేయను చెప్పు అన్నాడు. చూసింది కన్ను, మాట్లాడగలిగింది నోరు. కళ్ళు ఆ లేడీని చూసాయి, కానీ ఆ చూసిన కళ్ళు చెప్పగలవా? పోన్లే ఈ నోరు ఏమన్నా చూడగలదా? చూడలేదు, కానీ చెప్పగలదు అని అన్నాడు. ఆ ముని అలా తప్పించుకున్నాడు.

వాడు చూసాను అంటే దాన్ని చంపేస్తాడు దాని ప్రాణం పోతుంది, చూడలేదు అంటే వీడు ఊరుకోడు, చూసి చెప్పను అంటే అబద్ధం చెప్పినట్టు

అవుతుంది, అందుచేత ఇలా చెప్పాడు.

చాలామందికి దేహబలం కంటే బుద్ధిబలం గొప్పది అని తెలీయదు. ఈ బుద్ధిని పెంచుకోరు దేహబలం కోసం మాంసం తింటే బుద్ధి మందగిస్తుంది. బుద్ధిబలం పెంచుకుంటే చాలు కండలు లేకపోయినా మామూలుగా ఉన్నా చాలు.

దీని మీద ఒక కథ చెప్పుకుందాం. ఒక అడవిలో ఒక పెద్ద సింహం వచ్చింది. అది జంతువులన్నింటినీ ఇష్టం వచ్చినట్టు చంపేస్తుంది, తినేస్తుంది. అప్పుడు అడవిలో ఉన్న జంతువులన్ని కంగారు పడ్డాయి. ఏ టైంలో వచ్చి అది మీద పడుతుందో! ఎప్పుడు ఎవరిని చంపుతుందో అని వాటికి నిద్ర లేదు. అప్పుడు జంతువులన్నీ సమావేశమయ్యాయి. దీన్ని ఇలా వదిలేస్తే మనకి ఎవ్వరికీ సుఖశాంతులు ఉండవు.

ఓ పని చేద్దాం, మనం రోజూ ఒక జంతువు దానికి ఆహారంగా వెళ్దాం, అప్పుడు అది దేని జోలికి రాదు, మిగతా వాళ్ళయినా ప్రశాంతంగా ఉంటారు అని చెప్పి అన్నీ కలిసి సింహం దగ్గరికి వెళ్ళాయి. వెళ్లి నువ్వు ఇంక కదలక్కర్లేదు, నువ్వు ఎక్కడ ఉంటావో అక్కడే ఉండు, మాలో ఎవరో ఒకళ్ళం నీకు ఆహారంగా వస్తాం అన్నాయి. అప్పుడు సింహం కష్టపడకుండా వాళ్లే వస్తానంటే నాకేంటి అని చెప్పి అది అంగీకరించింది. అప్పుడు రోజూ ఒక్కో జంతువు వెళ్లడం అది శుభ్రంగా తిని పడుకోవడం చేస్తుంది.

అలాగే ఒక రోజు కుందేలు వంతు వచ్చింది! అది భయం భయంగా వెళుతుంది. నా బతుకు ఇలాగా అయిపోయింది అని ఆలోచిస్తుంది, మన అడవిలో ఉన్న జంతువులకి దీని పీడా విరుగుడు అవ్వాలి అని ఆలోచించింది, దానికి టక్ మనీ ఒక ఆలోచన వచ్చింది. ఆ కుందేలు శాకాహారమే తింటుందిగా! మాంసం తినదుగా! అంచేత దాని బుద్ధి బాగా పనిచేసింది.

ఆ సింహం దగ్గరికి మెల్లిగా వెళ్ళింది, వెళ్ళి ఆ సింహం తోటి ఓ రాజా ఈరోజుతో నీ ఆట కట్టు, ఈ అడవిలో నీకంటే బలమైన ఇంకో సింహం

వచ్చింది, అది నిన్ను తరిమేస్తుంది, ఇంక నీ పని అయిపోయినట్టే ఇంక నీ మాట ఎవడు వినడు, ఇంక నీ దగ్గరికి ఆహారంగా ఎవరూ రారు అని చెప్పింది. అంటే ఆ సింహం ఒక్కసారి లేచి ఏంటది? ఏంటి అనుకున్నావ్? నాకంటే గొప్పవాడు ఉన్నాడా? ఏడి వాడు ఎక్కడున్నాడు? రా.. చూపించు వాడి సంగతి నేను తేలుస్తాను అంది.

అయితే రా అంది. ఆ అడవిలోనే ఓ పాడుపడిన నుయ్యి దగ్గరకు తీసుకెళ్లింది, అదిగో చూడు అందులో ఉంది అని కుందేలు చెప్పింది. సింహం కిందికి వంగింది, తీరా చూస్తే అందులో పెద్ద సింహం ఉంది. ఇది దాన్ని చూడగానే పెద్దగా గాండ్రించింది, గాండ్రిస్తే అదీ నోరు తెరిచింది ఆ నూతి లో నుంచి రీ సౌండ్ వచ్చింది ఓర్నీ ఉండు నీ సంగతి చెప్తాను అని చెప్పి ఢాం అని దూకింది, ఇంకేముంది? అది నీళ్లలో పడి చనిపోయింది.

అంటే అంత బలమైన సింహాన్ని కుందేలు చంపగలిగింది. ఇప్పుడు చెప్పండి దేహబలం గొప్పదా? బుద్ధి బలం గొప్పదా? అంటే బుద్ధి బలమే గొప్పది. కనుక బుద్ధిని పెంచుకోవాలి. బుద్ధి పెంచుకోవాలంటే? 1. శ్వాస మీద ధ్యాస ధ్యానం చేయాలి. 2. సాత్వికమైన శాకాహారం తీసుకోవాలి.

12. అలాగే బుద్ధి ఉన్నవాడు ఎదుటివాడు అడిగితే తప్ప ఉచిత సలహాలు ఇవ్వడు. అంటే అనవసరపు సలహాలు ఇవ్వడు.

13. అలాగే బుద్ధి ఉన్నవాడు ఎవరినీ ఎప్పుడూ ఎలాంటి పరిస్థితుల్లో అవమానపరచడు.

14. అలాగే బుద్ధి ఉన్నవాడు ఏ మాటకు ఎంతవరకు ప్రతిస్పందించాలో అంతవరకే ప్రతిస్పందిస్తాడు.

ఏ మాట ఎంతవరకు స్వీకరించాలో అంతే స్వీకరిస్తాడు. మన సొసైటీలో కూడా చాలామందికి బుద్ధి లేకపోవడం వల్ల పత్రి గారు అన్ని పుస్తకాలు చదవండి, అందరి సందేశాలు వినండి అంటారు. వీళ్ళు పత్రి గారు చెప్పారని అందరి పుస్తకాలు చదువుతారు. కానీ పత్రిగారి పుస్తకాలు

చదవరు. అలా చదవడం వల్ల ధ్యానులకు కావలసింది ఒకటి, వాడు చెప్పేది ఇంకొకటి చెప్తారు, విరుద్ధంగా కూడా చెప్తూ వుంటారు. విన్నవారు కన్ఫ్యూజన్ అయిపోతారు.

బుద్ధి ఉంటే ఎందుకు ఈ సోది, అందులో ఏదైనా ఉపయోగపడే పాయింట్ ఒక్కటైనా ఉంటే అది తీసుకుంటాడు. మిగతావన్నీ వదిలేస్తాడు.

పత్రి గారు అందరి నుంచీ నేర్చుకోమంటే, ఎవరు పడితే వారి దగ్గరకు వెళ్ళి వింటారు. పత్రి గారు అన్నారంటే! దాన్ని అర్థం చేసుకునే బుద్ధికూడా లేదు. అంతే కాదు ఒక విషయం మీద ముగ్గురు మాస్టర్లు మూడు రకాలుగా చెప్తారు, ఇది చాలామందికి కన్ఫ్యూషన్ అవుతుంది. ఇలాంటి కన్ఫ్యూషన్ సొసైటీ లోనే ఉంది. అలాగే పత్రి గారు "శ్వాస మీద ధ్యాస" అంటే ఇప్పుడు  మాస్టర్లు గైడింగ్ మెడిటేషన్ చేయిస్తున్నారు. మ్యూజిక్ పెట్టి చేయిస్తున్నారు.

ఆఖరిగా విదురుడు చెప్పిన బుద్ధుడు చెప్పిన మాటలు.

15.బుద్ధి ఉన్నవాడు ఎప్పటికప్పుడు తన జ్ఞానాన్ని వృద్ధి పరుచు కుంటాడు. ఇప్పుడు మన భీమవరం క్లాసులో 6 ఏళ్ల నుంచి, 4 ఏళ్ల నుంచి, 3 ఏళ్ళ నుంచి కంటిన్యూగా వచ్చే వాళ్ళు ఉన్నారు. అపారమైన జ్ఞానాన్ని సంపాదించుకుంటున్నారు, వారి బుద్ధి వికసించింది కాబట్టి జ్ఞానం సంపాదించుకోవడానికి వస్తున్నారు. మీరూ సంపాదించుకోండి, జ్ఞానం కంటే గొప్పది ఇంకెది లేదు.

అందరూ పత్రి గారు అంటే ఎందుకు ఎగబడుతున్నారు అంటే ఆయన దగ్గర అపార జ్ఞానం ఉంది కాబట్టి. మరి అటువంటి జ్ఞానం సంపాదించుకుంటే మీరూ అలా గొప్పవాళ్ళు అవుతారు.

# బుద్ధితో జ్ఞానం

ఎవరైనా సరే ఎన్ని జన్మలు ఎత్తినా చివరికి సంపాదించుకోవాల్సింది జ్ఞానం. ఆ జ్ఞానం ఇప్పుడే ఈ జన్మలో సంపాదించుకుంటే మీరు ఎన్నో జన్మలు తగ్గించుకోవడమే కాదు, జన్మ లేని స్థితి కూడా పొందుతారు.

అటువంటి జ్ఞానం రావాలి అంటే దాని కంటే ముందు బుద్ధి బాగా వికసింప చేసుకోవాలి అంటే బుద్ధి పెంచుకోవాలి, బుద్ధి పెరగకుండా జ్ఞానం పొందలేరు.

మరి ఆ బుద్ధి పెంచుకోవాలి అంటే ఊరికే ఏదో ఉదయం గంట, సాయంత్రం గంట కళ్ళు మూసుకొని ధ్యానం చేశాను అనుకుంటే బుద్ధి పెరగదు. బుద్ధి పెరగాలి అంటే రెండు విషయాలు బాగా పాటించాలి.

1) "శ్వాస మీద ధ్యాస" ఉంచి తీవ్రాతి తీవ్ర మైన ధ్యాన సాధన చేయాలి.

2) సాత్వికమైన శాకాహారం తీసుకోవడమే కాదు, ఈ ఆహార నియమాలు కఠినంగా పాటించాలి. ఇది కొన్ని నెలల పాటు పాటిస్తే మీ బుద్ధి తప్పనిసరిగా పెరుగుతుంది.

ఇక్కడ "శ్వాస మీద ధ్యాస" ఉంచి తీవ్రాతి తీవ్రంగా ధ్యానం చేయాలి అంటే గంటలు గంటలు ధ్యానంలో కూర్చోవడం కాదు, గంటలు గంటలు ధ్యాన స్థితిలో కూర్చోవాలి. అంటే మీరు ధ్యానంలో మూడు గంటలు కూర్చున్నా, నాలుగు గంటలు కూర్చున్న, నాలుగైదు నిమిషాలు కూర్చున్నట్టు ఉండాలి.

కళ్ళు మూసుకొని ఎన్ని గంటలు కూర్చున్నా ఉపయోగం లేదు, ధ్యాన స్థితిలో ఉండాలి అంటే మనసు పని చేయని స్థితిలో ఉండాలి అదే తీవ్ర సాధన.

సాత్వికమైన శాకాహారం కఠినంగా పాటించాలి. మీరు ఇంట్లోనే

కాదు ఎక్కడికి వెళ్ళినా ఆహార నియమాలు తప్పనిసరి. ఎక్కడ మీరు కాంప్రమైజ్ అయినా అప్పటి దాకా సంపాదించింది మొత్తం కోల్పోతారు.

మీరు ఎన్ని నెలలనుంచి ధ్యానం చేస్తున్నాసరే మామూలు స్థితికి వచ్చేస్తారు. ఎక్కడా కాంప్రమైజ్ అవ్వకూడదు, బంధువులని, స్నేహితులని, మొహమాటస్తులని, హైయర్ అఫీషియల్స్ అని కాంప్రమైజ్ అవ్వకూడదు అలా పాటించినప్పుడు కచ్చితంగా బుద్ధిలో మార్పు వస్తుంది.

ఒక్కటే గుర్తుపెట్టుకోండి ఒక్కసారే బుద్ధులు అయిపోరు, మీరు చేసే తీవ్రతను బట్టి మీలో అన్ని రకాల నైపుణ్యాలు పెరుగుతూ ఉంటాయి. కొంచెం కష్టమే అయినా ఆ రకంగా చెయ్యాలి.

ఎందుచేతనంటే సంపాదించడం చాలా కష్టం, పోగొట్టుకోవడం చాలా తేలిక. నెలల తరబడి కష్టపడి సంపాదించింది చిన్న తప్పు చేస్తే ఒక్కసారిగా నష్టపోతారు. చూడండి ఇంటిని కట్టడం కష్టం, పడగొట్టడం చాలా తేలిక! ఎందుచేతనంటే బుద్ధి పెరగాలి అంటే ముందు మనసులో మార్పులు రావాలి.

ఎవరికైనా మనసు నాలుగు రకాల గుణాలతో ఉంటుంది. ఎవరికైనా సాత్విక గుణంలోనే బుద్ధి వికసిస్తుంది. ఈ సాత్విక గుణం లోకి రాకముందు ఎవరైనా సరే తమోగుణంలో, రజోగుణంలో ఉంటారు. గుర్తుపెట్టుకోండి ఒక గుణం నుంచి ఇంకో గుణంలోకి మారడం అంటే అంత తేలిక కాదు.

తీవ్ర సాధన చేసినప్పుడు ఎవరికైనా మనసు శుద్ధి అవుతుంది. మనసు శుద్ధి అయ్యే కొద్ది గుణం మారుతూ ఉంటుంది.

అందుచేత తమో గుణంలో ఉన్నవారు రజో గుణంలోకి, రజో గుణంలో ఉన్నవారు సాత్విక గుణం లోకి వస్తూ ఉంటారు. ఈ సాత్విక గుణంలో ఇంకా శుద్ధ సాత్విక స్థితికి చేరుకుంటూ ఉంటే బుద్ధి వికసిస్తూ ఉంటుంది. "మనసు శుద్ధి కాకుండా బుద్ధి వికసించదు".

ఎవరైనా సరే ఈ స్టేజ్ కి రావడమే చాలా కష్టం. ఈ స్టేజ్ మీరు

సాధించారు అంటే చాలా అదృష్టవంతులు. ఈ స్టేజ్‌లో మీరు మనసును అదుపు చేసుకుంటారు, మనసు మీద అధిపత్యం సాధిస్తారు.

తమో గుణం, రజోగుణంలో ఉంటే మనసు మీ మీద ఆధిపత్యం చలాయిస్తుంది. అంటే "మనసుకు మీరు బానిస" మనసు శుద్ధి అయి సాత్విక గుణం లోకి వస్తూ ఉంటే "మనసు మీకు బానిస" ఇక్కడి దాకా మీరు కష్ట పడాలి.

ఆ బుద్ధి వచ్చినప్పటి నుంచి అదే మిమ్మల్ని నడిపిస్తుంది. మీరు చేయాలనుకున్నవి చేస్తారు, సాధించాలనుకున్నవి సాధిస్తారు. బుద్ధి బాగా వికసించినవారికి మనసులో ఏ మలినాలు ఉండవు, వారు చెడ్డ పనులు చేయరు, వీలైనంత మంచి పనులే చేస్తారు. అందుచేత వారి జీవితం మారిపోతుంది.

ధ్యానంలో ముందు మనసు నిశ్చల మవుతుంది, నిశ్చలమైనప్పుడు శక్తి వస్తుంది, శక్తి పెరిగే కొద్దీ మనసు శుద్ధి అవుతుంది, మనుసు శుద్ధి అయ్యే కొద్ది బుద్ధి వికసిస్తుంది. అసలు ఈ జన్మలో ఇది సాధించినా చాలు, మొత్తం మీ ప్రవర్తన, పనులు మాటలు అన్ని మారి పోతాయి. ఇక్కడ మీరు చేసేది ఏది కూడా మీకు నష్టం కలిగించదు అంతా లాభమే కలిగిస్తుంది. ఎంత మార్పు వస్తుంది అంటే ఇతరులు ఆశ్చర్యపడే విధంగా మారిపోతారు. మీ బుద్ధి వికసించి నప్పుడు మీకు వచ్చే లాభాల గురించి ఎన్నైనా చెప్పొచ్చు.

ఈ సాధన పెరిగే కొద్ది, శక్తి పెరిగే కొద్ది, మనసు శుద్ధి అయ్యే కొద్ది అంటే శుద్ధి, పరిశుద్ధి, మహాపరిశుద్ధి చేసుకుని మురికి తొలగించుకోవాలి. ఆస్థితికి వెళ్ళేటప్పటికీ మీ బుద్ధి, బుద్ధునిలా ప్రవర్తిస్తుంది.

ఈ స్టేజ్ వచ్చిన తర్వాత మీరు చేసే పనులన్నీ మీకు లాభం కలిగిస్తాయి. అయినా మీరు మానకుండా భీమవరం వస్తూ, ఇలాంటి క్లాసులు అటెండ్ అవుతూ, త్రీవతి తీవ్రంగా ధ్యానం చేస్తూ ఉంటే శుద్ధి అయిన మనసు, శూన్యం అవుతూ ఉంటుంది. మనసు అలా శూన్యమయ్యే కొద్ది

మీ జ్ఞానం పెరుగుతుంది.

బుద్ధి వికసించకుండా జ్ఞానం ఉదయించదు. బుద్ధి ఎంత వికసిస్తే అంటే మనసు ఎంత శూన్యం అవుతూ ఉంటే జ్ఞానం అంత ఉదయిస్తుంది. జ్ఞానం పెరుగుతూ ఉంటే మీరు అదృష్టవంతులు, జ్ఞానం పెంచుకున్నవాడు ఎన్నో లాభాలు పొందుతాడు.

ఏ మానవుడైనా చివరికి సాధించవలసింది ఇదే, జ్ఞానం ఉదయిస్తుంది అంటే మీరు దైవ లక్షణాలు పెరుగుతున్నాయని లెక్క. ఏవి అయితే చెప్తూ ఉంటామో అవి ఆచరించే స్థాయికి మీరు ఎదిగినట్లు. తర్వాత బుద్ధి పెంచుకుంటే మీ ప్రవర్తన మారుతుంది.

అంటే మీరు జ్ఞానం సంపాదించుకుంటే మీరు పొందే లాభాలు ఏమిటి? అంటే మీ ప్రవర్తన ఎలా ఉంటుందో? తెలుస్తుంది. ఇది అంత తేలికేం కాదు, కొంచెం కష్టపడితే సాధించవచ్చు. మీ జ్ఞానం ఎంత పెరుగుతే మీ జన్మలు అంత తగ్గుతాయి.

అందుకే నేను చెప్తాను జ్ఞానం పెంచుకోండి జన్మలు తగ్గించుకోండి అని. పత్రి గారు బోధించిన ముఖ్య ఉద్దేశం కూడా మనం అజ్ఞానం నుంచి బయట పడాలని సింపుల్ గా చెప్పారు. ఆయన "ధ్యానం వల్లనే జ్ఞానం" అని చెప్పారు

కాని ఈ ధ్యానానికి జ్ఞానానికి మధ్యలో ఎన్ని ఉన్నాయో ఒక్కసారి తెలుసుకోండి.

మీరు జ్ఞాన స్థితిలో ఉన్నారా? బుద్ధి స్థితిలో ఉన్నారా? రజోగుణంలో ఉన్నారా? తమోగుణంలో ఉన్నారా? అన్నది మీ ప్రవర్తనను బట్టి చెప్పొచ్చు.

# బుద్ధి వికసించిన వారి యొక్క ప్రవర్తన, లక్షణాలు

ఎవరైనా కచ్చితంగా జన్మలు తీసుకుంటారు. అందుచేత ఏదో ఈ ఒక్క జీవితం బాగుంటే కాదు. ఇక్కడా బాగుండాలి, పరలోకంలో బాగుండాలి, మరుజన్మ కూడా బాగుండాలి. సహజంగా ఇప్పుడు దాని గురించి ఆలోచించరు, కానీ మరల జన్మ తీసుకున్నాక ఆలోచిస్తారు. ప్రస్తుత జన్మలో మీ జీవితం బాగుండాలి, ఏ సమస్యలు ఉండకూడదు, ఏ బాధలు ఉండకూడదని అనుకుంటారు, అలాగే తరువాత జీవితం గురించి ఆలోచించకుండా జీవిస్తే కచ్చితంగా మరు జన్మ తీసుకున్నాక చాలా బాధపడవలసి వస్తుంది.

అందుచేత ఆలోచించాలి, ఇప్పుడు మీరు ఏమి చేస్తే అన్ని రకాల భవిష్యత్తులు బాగుంటాయి అన్నది తెలుసుకుందాం. ముందు ప్రస్తుత జీవితం బాగుండాలి అంటే "బుద్ధి వికసింప చేసుకోవాలి, " పరలోక భవిష్యత్తు బాగుండాలి అంటే "జ్ఞానం ఉదయింప చేసుకోవాలి", అలాగే మరుజన్మ భవిష్యత్తు బాగుండాలి అంటే "యోగత్వాన్ని సాధించాలి" అని తెలుసుకోవాలి.

మరి బుద్ధి వికసించాలంటే? రెండు పనులు చేయాలి.

1."శ్వాస మీద ధ్యాస" ఉంచి తీవ్ర ధ్యాన సాధన చేయాలి.

2. సాత్వికమైన శాకాహారం తీసుకోవాలి. ఇది కూడా చాలా ముఖ్యం. ధ్యానం ఎంత ముఖ్యమో! సాత్వికమైన శాకాహారం తీసుకోవడం కూడా అంతే ముఖ్యం. ఎందులో లోపం ఉన్నా ఉపయోగం లేదు, మీరు చేసింది వృధా అవుతుంది.

తీవ్ర సాధన అంటే గంటలు గంటలు కూర్చోవడం కాదు. "గంటలు గంటలు ధ్యాన స్థితిలో కూర్చోగలగాలి". ధ్యాన స్థితి అంటే? మనసు పని చేయని స్థితిలో ఉండాలి!

కాని గైడింగ్ మెడిటేషన్ లో మనసు పనిచేస్తుంది. అందుచేత అందులో పెద్ద మార్పులు ఏమీ రావు. మనసు అలాగే ఉంటుంది. "శ్వాస

మీద ధ్యాస" ఉంచి ధ్యాన స్థితికి చేరుకుంటే మనసు పూర్తిగా శుద్ధమైపోతుంది. మనసు శుద్ధి అయ్యే కొద్దీ బుద్ధి వికసిస్తూ ఉంటుంది. బుద్ధి వికసించే కొద్దీ మీ భవిష్యత్తు బుద్దే చూసుకుంటుంది.

దీనికి ఒక రోజు, రెండు రోజులు కాదు కొన్ని నెలల పాటు మీరు ఆ రకంగా చేస్తే మనసు శుద్ధి అవుతుంది. మనసు మారడం అంటే అంత తేలికేం కాదు, చాలా చాలా కష్టం. కొన్ని నెలల పాటూ చేయాలి. దానికోసమే భీమవరం మూడు రోజుల క్లాసులు.

బుద్ధి వికసించడం అంటే ఆషామాషీ కాదు. మీరు ఎంతో శక్తి సంపాదిస్తేనే మనసు శుద్ధియై మీ బుద్ధి వికసిస్తుంది.

మనసును బట్టే మానవుడు ఉంటాడు.. దానికి సహకరించేది మనం తీసుకునే ఆహారం. మాంసాహారం కానీ, కోడిగుడ్లు కానీ, శాఖా హారంలో వెల్లుల్లి కాని వాడకూడదు. అలాగే శాకాహారంలో చల్లారి పోయినవి, నిల్వ ఉన్నవి తినకూడదు మీరు ఈ నియమాలు పాటించాలి, మేము చాలా స్ట్రిక్ట్ గా పాటిస్తాం, అందుకే మేము ఈ స్థాయికి వచ్చాం.

ఆహార నియమాలు పాటించే కొద్దీ మీ బుద్ధి వికసిస్తుంది, అంటే ప్రవర్తన మారిపోతుంది. అంతకుముందు మీ ప్రవర్తనకు, ఇప్పటి ప్రవర్తనకు చాలా తేడా ఉంటుంది. ప్రతి విషయాన్ని మీరు అర్థం చేసుకుంటారు, ఏమాత్రం బుద్ధి వికసించి ఉన్నా నేను చెప్పే విషయాలు బాగా అర్థమవుతాయి. కొంతమందికి బుద్ధి అంత వికసించదు, చెప్పేవి కొన్ని అర్థమవుతాయి, కొన్ని అర్థం కావు, కొంతమందికి అసలు అర్థం కావు.

నేను చెప్పేది అర్థమవుతే మీలో బుద్ధి కొంత పని చేస్తుందని చెప్పుకోవచ్చు. మీకు అర్థం అయితే బాగా ఆచరిస్తారు, ఫలితం ఉంటుంది. ఒకరోజు రెండు రోజుల్లో మార్పు రాదు, చాలా కష్టపడాలి. ముఖ్యంగా "గుణంలో మార్పే మానవుడిలో మార్పు".

ముఖ్యంగా తమోగుణము, రజోగుణములో నుంచి బయటపడాలి,

అంటే సాత్విక గుణంలోకి రావాలి. తమోగుణము, రజోగుణము మలిన గుణాలు, సాత్విక గుణము అంటే శుద్ధ మనసు. సహజంగా తమో గుణం నుంచి  రజో గుణం లోకి రావాలి అంటే  100 నుంచి 150 జన్మలు పడతాయని పత్రి గారు చెప్తారు. అలాగే రజోగుణంలో నుంచి సాత్విక గుణంలోకి రావాలి అంటే ఇంకో 100 నుంచి 150 జన్మలు పడుతుంది.

మనసు సాత్విక గుణంలోకి  వస్తె బుద్ధి వికసిస్తుంది. కాని పట్టుదలగా కొన్ని నెలలు పాటూ తీవ్ర ధ్యాన సాధన చేస్తే  ఈ జన్మలోనే సాధించవచ్చు.

మీ మనసు శుద్ధి కాకపోతే, మీ బుద్ధి వికసించదు,  తప్పులు పాపాలు చేస్తారు,  వాటి వల్ల మీకు కష్టాలు వస్తాయి. కాని బుద్ధి వికసింప చేసుకుంటే తప్పులు, పాపాలు చేయరు, కష్టాలు రావు.

అందుకే మార్పు వచ్చేదాకా కష్ట పడండి, నేను మూడు మాసాలు కానీ, ఆరు మాసాలు కానీ భీమవరం  రమ్మంటాను. అప్పుడు ఆ బుద్దే మిమ్మల్ని నడిపించుకుంటుంది.

విదురుడు బుద్ధి వికసించిన వాడి యొక్క ప్రవర్తన ఎలా ఉంటుందో చెప్పాడు.  ఆయన ఏం చెప్పాడంటే?

**1. బుద్ధి ఉన్నవాడు కోరికల వెంట పడడు, కర్తవ్యాల వెంట పడతాడు.**

గమనిస్తే ఈ ధ్యానం లోకి వచ్చిన వాళ్లు కూడా కోరికల గురించే ధ్యానం చేస్తున్నారు, సంకల్పాలు పెట్టి నాకు ఆ కోరిక తీరాలి, ఈ కోరిక తీరాలి అంటారు. అలా కోరికల గురించి ధ్యానం చేశారంటే వారికి ఇంకా బుద్ధి లేదనే లెక్క.

అసలు ఎవరి కోరికలూ నెరవేరవు, ఏ స్థాయిలో కూడా నెరవేరవు. ఇది బుద్ధి ఉన్నవాడికి తెలుస్తుంది.

సహజంగా రకరకాల కోరికలు ఉంటాయి. ఆర్థిక సమస్యల్లో నుంచి బయట పడాలనే కోరిక,  కష్టాల్లో నుంచి బయట పడాలనే కోరిక, మా అబ్బాయికి ఉద్యోగం రావాలి, మా అమ్మాయికి పెళ్లి కావాలి అనే కోరిక ఇలా

చాలా ఉంటాయి. ఇంకా కొంతమంది నా మొగుడు నా మాట వినాలనే కోరిక ఉంటుంది.

ఒక సందర్భంగా పత్రి గారు ఏమన్నారంటే? ప్రారంభ జన్మల్లో కోరింది రాదు, అర్హతను బట్టి వస్తుందన్నారు.

చూడండి కోట్లు కావాలనే కోరిక అందరికీ ఉంటుంది. కాని గుడికి వెళ్ళి మొక్కినా రాదు, చర్చికి వెళ్లి పార్థన చేసినా రాదు, మసీదుకు వెళ్ళి నమాజు చేసినా రాదు. వస్తే అందరికీ కోట్లు వచ్చును కదా? కొంతమంది వరలక్ష్మీ వ్రతాలు చేస్తారు, మరి ధనవంతులు అయ్యారా? మరి ఎవరికి వస్తాయి అంటే అర్హత ఉన్న వారికే వస్తాయి.

కాని మీకు అర్హత లేకుండా సంకల్ప ధ్యానాలు, మనీ మెడిటేషన్లు ఏం చేసినా లాభం లేదు. మరి అర్హత ఎలా వస్తుంది? అంటే "ఇస్తే వస్తుంది". ఆంటే ఇంతకుముందు ఇచ్చివుంటే ఇప్పుడు అర్హత వస్తుంది, ఇవ్వకపోతే రాదు.

అలా సంపాదించిన వాళ్ళు ఉన్నారు. కోట్లు ఉన్న వాడి ఇంట్లో పుట్టాడు అనుకోండి వాడేమైనా కష్టపడ్డాడా? అంటే లేదుగా? వాడికి పుట్టాడు, పుట్టుక తోటి వాడు కోటీశ్వరుడు అయిపోయాడు. ముఖేశ్ అంబానీ కి మనవడు పుట్టాడు, వాడు పుట్టగానే అపర కోటీశ్వరుడు, ఏం కష్టపడ్డాడు, ఇప్పుడే పుట్టాడుగా?

ఒకడు ముష్టి వాడికి పుట్టాడు, పుట్టగానే వాడు దరిద్రుడు. వాడు ఎంత గింజుకున్నా వాడికి ఏమీ రాదు, ఎందుచేత? వాడికి అర్హత లేదు, ఇంకొకడికి ఎందుకు వచ్చింది? అంటే అర్హత ఉంది.

అంతేకాదు పత్రి గారు "కోరింది రాదు, అర్హతను బట్టి వస్తుంది" అన్నారు. కొంతమంది నాకు మంచి మొగుడు రావాలని, కొంతమంది మగవాళ్ళు నాకు మంచి పెళ్ళాం రావాలని కోరుకుంటారు. ఊరికే వస్తుందా? ఆ పెళ్ళాం పొందే అర్హత బట్టి వస్తుంది.

చాలా మంది సమంత లాంటి భార్య కావాలని కోరుకుంటారు, వస్తుందా? రాదు. వాడి అర్హతను బట్టే వస్తుంది. ఇంకొక ఆవిడ  నాకు మహేష్ బాబు లాంటి మొగుడు కావాలని కోరుకుంటుంది, వస్తాడా? రాదు. అర్హతని బట్టి అలాంటి మొగుడే వస్తాడు.

అలాగే పిల్లలకి తల్లిదండ్రులు ఎన్నో కోరుకుంటారు. ఎవరికి ఎలాంటి అర్హత ఉంటే అలాంటి వారే లభిస్తారు.

అంటే ప్రారంభ జన్మల్లో  కోరింది మటుకు రాదు, అర్హతను బట్టి వస్తుంది.

మధ్యస్థ జన్మల్లో కూడా "కోరింది రాదు, కావలసిందే వస్తుందంట."

సహజంగా 300 నుంచి 350 జన్మలు దాటినా కూడా కోరింది రాదు కావలసిందే వస్తుంది.

అందరూ కోరింది కావాలి అని అనుకుంటారు. కానీ అసలు మీకు ఏం కావాలో తెలియదు. కారణం మీరు ఎవరో మీకు తెలియదు కాబట్టి. బుద్ధి వికసించకపోతే మీరు ఎవరో కూడా మీకు తెలియదు.

అందుచేత ముందు మీరు ఎవరో తెలుసుకోండి. మీరు దేహంకాదు, మీరు ఆత్మ, ముందు ఇది నిర్ధారణ చేసుకోండి.  మరి "ఆత్మ" అయిన మీకు ఆత్మజ్ఞానం కావాలి.

మీరు  సహజంగా ధనము, సంపదలు, ఐశ్వర్యం, ఇవన్నీ కోరుకుంటారు కాని అవి రావు.

ఆత్మలు అయిన మీరు భూమిమీదకు వచ్చేటపుడు పై లోకంలో నేను భూమి మీదకి వెళ్ళి ఆత్మజ్ఞానం బాగా సంపాదించు కుంటాను అని నిర్ణయించు కుంటారు. అంటే మీకు కావలిసింది "ఆత్మ జ్ఞానం."

కానీ ఇక్కడికి వచ్చాక మీరెవరో మర్చిపోయి ఈ సంసారంలో పడి డబ్బు కోరుకుంటున్నారు, అందుచేత డబ్బు కోరుకున్నా ప్రకృతి మిమ్మల్ని జ్ఞానం వైపే నడిపిస్తుంది. అందుచేత వాడికి తెలియకుండా చేసేపనులలో

దెబ్బలు తగులుతాయి, వాడు ఎంత సంపాదిద్దామన్నా వాడి వల్ల కాదు, నష్టమే వస్తుంది. ఎందుచేత వాడికి కావలసింది ధనం కాదు, వాడి మార్గం జ్ఞానం. అప్పుడు మెల్లిమెల్లిగా వాడు జ్ఞానమార్గంలోకి వస్తాడు.

నా జీవితంలో కూడా ఇలాగే అయ్యింది. నాకు రైస్ మిల్స్ ఉన్నాయి, ఐస్ ఫ్యాక్టరీలు ఉన్నాయి, ఎన్నో బిల్డింగులు ఉన్నాయి, పొలాలు ఉన్నాయి, ఫైనాన్సు వుంది, బాగా సంపాదించే వాడిని. ఇంకా ఇంకా సంపాదించి భీమవరంలోనే గొప్పవాడిని అయిపోవాలనే నా కోరిక. కానీ నేను జన్మ తీసుకున్నది "ఆత్మ జ్ఞానం" కోసం.

అందుకేనేమో సరిగ్గా పత్రి గారు పరిచయం అయ్యే ఏడాది ముందే అన్నిట్లో దెబ్బ కొట్టింది. నాయనా నీ లైన్ నువ్వు కోరుకునేది కాదు, నువ్వు నిర్ణయించుకున్నది జ్ఞానం, అని నేచర్ దెబ్బ కొట్టింది. 30 ఏళ్ల నుంచి వ్యాపారంలో రాని నష్టం అప్పుడు వచ్చింది, ఏ పని చేసినా నష్టం వచ్చేది, ఏమిటో అర్థం అయ్యేది కాదు.

పొలిటికల్ గా, కుటుంబంలో, అన్ని రకాలుగా వ్యతిరేకమే. ఆ టైంలో పత్రిగారు పరిచయం అయ్యారు. అప్పటి నుంచి నా జీవితం మారిపోయింది.

ఆ సందర్భంగా పత్రిగారితో మాట్లాడుతున్నప్పుడు "నువ్వు దేహం కాదయ్యా" అన్నారు, నేను చాలా ఆశ్చర్యపోయాను. నేను దేహం కాకపోవడం ఏమిటి ఆయనకు కనబడడం లేదా? అనుకున్నాను.

"నువ్వు దేహం కాదు" అంటే నువ్వు నమ్మవు, కానీ నువ్వు నమ్మినా, నమ్మకపోయినా "నువ్వు దేహం కాదు" అన్నారు. అప్పుడు మరి నేను ఎవరండీ? అన్నాను.

అప్పుడు ఆయన "నువ్వు ఆత్మవు" అన్నాడు. ఇంకా ఆశ్చర్యం! అప్పటి వరకు ఆత్మంటే తెలియదు. ఇదేంటి ఈయన ఆత్మ అంటాడు అనుకున్నాను. కాని అంత గొప్ప ఆయన చెప్పాడు అంటే ఏదో ఉంటుంది అనుకున్నాను.

అప్పుడు చాలా పుస్తకాలు చదివాను, పెద్దల సందేశాలు విన్నాను, ఉపనిషత్తులు, పురాణాలు, భగవద్గీత లాంటి పుస్తకాలు చదివాను. అప్పుడు నాకు అర్థం అయ్యింది. పత్రి గారు చెప్పింది సత్యమని తెలుసుకున్నాను. 'నేను దేహం కాదు, ఆత్మను' అని అర్థం అయ్యింది.

అప్పుడు ఆలోచించాను... మరి నేను "ఆత్మ"ని అయితే ఇప్పటిదాకా ఇన్ని కోట్లు సంపాదించాను కదా? ఆత్మయిన నాకు ఇవి ఏమైనా లాబిస్తాయా? ఉపయోగపడతాయా? అంటే ఏమీ ఉపయోగం లేవని తెలిసింది. మరి ఇన్ని సంవత్సరాలు రాత్రి, పగలు కష్టపడి ఇంత సంపాదించానే, ఇవేవీ నాకు ఉపయోగపడకపోతే అంతా వృధానా? అంటే వృధా అని అర్థం అయ్యింది. అంటే నా జీవితం ఎంత వృధా చేసుకున్నానో అప్పుడు తెలుసుకున్నాను.

మరల ఆలోచించాను! మరి ఆత్మైన నాకు లాభించేది ఏది? అంటే? జ్ఞానం. నిజంగా పత్రి గారు పరిచయం కాకపోతే నా పరిస్థితి ఏంటో! ఎలా ఉండేదో! తెలియదు, ఇంకా నష్టాల్లో కొట్టుమిట్టాడుతూ ఉండేవాడిని. ఎందుకంటే కొత్తది ఏది పెట్టినా దెబ్బ కొట్టడం వల్ల.

అప్పుడు పత్రిగారిని అడిగాను. ఆత్మ అంటే నాకు లభించే జ్ఞానం ఎలా వస్తుంది అని అడిగాను. అప్పుడు పత్రి గారు 4 విషయాలు చెప్పారు.

1. శ్వాస మీద ధ్యాస ఉంచి తీవ్రమైన ధ్యానం చేయమన్నారు దాంతోపాటు సాత్వికమైన శాఖాహారం తీసుకోమన్నారు.

2. ఆత్మజ్ఞానానికి సంబంధించిన పుస్తకాలు చదవమన్నారు.

3. ఆత్మజ్ఞానం బోధించే వారి సందేశాలు వినమన్నారు.

4. ఈ జ్ఞానమార్గంలో వీలైనంత సేవ చేయమన్నారు.

అప్పటినుంచి ఇప్పటివరకు నేను, మా మేడం ఈ నాలుగు పనులు చేస్తూనే ఉన్నాం.

అంతేకాదు మొత్తం మా వ్యాపారాలన్నీ మూసేసి ఈ జ్ఞానమార్గం లోకి వచ్చాను, అప్పటినుంచి నా లైఫ్ సాఫీగా సాగింది, లైఫ్ చాలా హ్యాపీగా

మారిపోయింది. అంటే నాకు ఏమైంది? 'కోరింది రాలేదు' కాని 'కావలసింది వచ్చింది'. ఎవరైనా అంతే.

ఇవన్నీ ఎవరికైతే ఇంట్రెస్ట్ గా ఉంటుందో వారు 350 జన్మలు దాటినట్టు, లేకపోతే 350 జన్మలు లోపులో ఉన్నట్టు.

కాని చివరి జన్మలోకి వెళ్ళినా కూడా "కోరింది రాదు, వారి ద్వారా ఏవైతే లోక కళ్యాణ కరమైనటువంటి కార్యాలు జరగాలో అవన్నీ ఇవ్వబడతాయి"

అంటే పత్రి గారిది చివరి జన్మ, అందుకే ఆయనకు కోట్ల విలువ చేసే జ్ఞాన ప్రాజెక్టులు వచ్చాయి. అన్నిటికీ ఆయన చైర్మన్, అన్నీ ఆయన ఆధీనంలో ఉంటాయి, అవన్నీ లోక కళ్యాణకరమైనవి.

అందుచేత గుర్తు పెట్టుకోండి **"బుద్ధి ఉన్నవాడు కోరికల వెనకాల పడదు, కర్తవ్యాల వెంట పడతాడు"** తన కర్తవ్యం ఏమిటి? తాను ఏం చేయాలి? దేనికి ప్రాముఖ్యం ఇవ్వాలి? ఏమి చేయకూడదు? ఇవన్నీ తెలుసుకుంటాడు. దాని వెనకాలే పడతాడు. ఇప్పుడు ఆత్మ అయిన మీ కర్తవ్యం ఏమిటి? జ్ఞానం సంపాదించడం. దేనికి అంటే మీ జీవిత లక్ష్యం సాధించడానికి, మీ జీవిత గమ్యం చేరుకోవడానికి. మీ జీవిత లక్ష్యం "పూర్ణాత్మ కావడం", గమ్యం "సత్య లోకం చేరడం".

అందుచేత మీ బుద్ధి వికసింప చేసుకుంటే మీ జీవితం సాఫీగా ఉంటుంది, మీ భవిష్యత్తు బ్రహ్మాండంగా ఉంటుంది.

# “రెండు నాలుకల ధోరణి”

ఏదైనా ఒకసారి ఒక రకంగా, ఇంకొకసారి ఇంకొక రకంగా, ఒకరి దగ్గర ఒక రకంగా, ఇంకొకరి దగ్గర ఇంకొక రకంగా, ఒకచోట ఒక రకంగా, ఇంకొక చోట ఇంకొక రకంగా మాట్లాడే వారిని “రెండు నాలుకల” ధోరణి అంటారు.

ఇలా మనం చూస్తున్నాం. అక్కడ ఒక రకంగా చెప్తాడు, ఇక్కడ ఇంకో రకంగా చెప్తాడు, పై వాడి దగ్గర ఓ రకంగా అంటాడు, కింద వాడి దగ్గర ఇంకో రకంగా మాట్లాడతాడు.

ఇలాగ ఒకచోట ఒకరకంగా, ఇంకోచోట ఒకో రకంగా మాట్లాడే వాళ్ళని వాళ్ళ ధోరణిని రెండు నాలుకల ధోరణి అంటారు.

ఇక్కడ గనుక గమనిస్తే మాట్లాడే నాలుక ఒక్కటే. మరి నాలుక ఒకటైనప్పుడు ఒకే రకంగా మాట్లాడాలి. అలా మాట్లాడకుండా రెండు రకాలుగా మాట్లాడితే వారిది రెండు నాలుకల ధోరణి అంటారు.

చూడండి రెండు నాలుకలు విష సర్పాలకు ఉంటాయి అంటే పాములకు ఉంటాయి. అందుకే అలా మాట్లాడేవారిని, అలా ప్రవర్తించేవారిని “విష సర్పాలతో” పోలుస్తారు. మరి విష సర్పాలు ఎంత ప్రమాదకరమో ఇలా రెండు రకాలుగా మాట్లాడేవారు కూడా ఎంతో ప్రమాదం.

రెండు నాలుకలు ఉన్నటువంటి విష సర్పాలకి విషం ఉంటుంది. అలాగే లోపల విషభావాలు ఉన్నవారే అలా మాట్లాడతారు. అందరూ మాట్లాడుతారా? అంటే అందరూ అలా మాట్లాడరు. ఎవరు మాట్లాడతారు? అంటే వారి లోపల విషభావాలు ఉన్నవారే మాట్లాడతారు. అలాంటి వారి వల్ల లోకానికి, అందరికీ కీడే జరుగుతుంది కానీ మంచి జరగదు.

అందుచేత ఎవరికైనా సరే ఈ రెండు నాలుకల ధోరణి ఉండకూడదు

అంటే రెండు రకాలుగా మాట్లాడకూడదు. ఎక్కడైనా, ఎప్పుడైనా, ఎవరితోనైనా ఒకే రకంగా మాట్లాడాలి. అది మానవ ధర్మం. కారణం మానవునికి ఒక్కటే నాలుక ఇవ్వబడింది. అందుచేత ఒకే రకంగా మాట్లాడాలి, దీన్ని అతిక్రమిస్తే వాడు మానవత్వాన్ని కోల్పోయినట్టే. ఒక రకంగా జంతుజాతికి దిగజారినట్టే. ప్రమాదకరమైనటువంటి విష జంతువులలా ప్రవర్తిస్తున్నట్టే లెక్క.

దీన్ని అధిగమించాలంటే ఏం చేయాలి? మరి "నాలుక ఒకటే కానీ నాలుకతో మాట్లాడించేది ఎవరు అంటే మనసు." మనసును బట్టే మాటలు. మీరు గమనిస్తే ఈ శరీరం కానీ, ఇంద్రియాలు కానీ చూస్తే మానవునికి బాహ్య ఇంద్రియాలు ఉన్నాయి. ఈ బాహ్య ఇంద్రియాలు రెండు రకాలుగా ఉన్నాయి. అవి కర్మేంద్రియాలు, జ్ఞానేంద్రియాలు.

"కర్మేంద్రియాలు" అంటే చేతులు, కాళ్ళు నోరు, శిశ్నము(గుదము) అంటే మూత్ర ద్వారం, మల ద్వారం. అలాగే "జ్ఞాన ఇంద్రియాలు" అంటే కళ్ళు, ముక్కు, చెవులు, నాలుక, చర్మం మరి ఇవన్నీ పనిచేస్తున్నాయి.

అంతా ఏమనుకుంటారంటే కళ్ళు చూస్తాయి, చెవులు వింటాయి, నోరు మాట్లాడుతుంది, ముక్కు వాసన చూస్తుంది అనుకుంటారు కానీ కళ్ళు చూసినా అది మనసును బట్టే, నోరు మాట్లాడినా మనసును బట్టే. మనసు ఎలా చెప్తే అలా చేస్తాయి.

మీరు కావాలంటే గమనించండి. మీరు ఎవరితోనో మాట్లాడుతూ ఉంటారు. అలా మాట్లాడుతూ ఉన్నప్పుడు గాని, వింటున్నప్పుడు గానీ, దృష్టి ఎక్కడో పెడతారు, మనసు ఎక్కడో ఉంటుంది. అందువల్ల మీరు వింటున్నది ఏమీ అర్థం కాదు.

అలాగే మీ ఎదురుగుండా మాట్లాడుతూ ఉంటే మీ ఎదురుకుండానే ఎవరో వెళ్తారు. మీ దృష్టి అంతా మాటల మీద ఉంది, ఎదురుగుండా ఎవరో వెళ్ళినా కూడా వాళ్ళని మీరు గమనించరు. మీ ఎదురు గుండానే కదా

వెళ్ళింది అని ఎవరో అంటారు. అరే! నేను చూడలేదే అంటారు. మరి కళ్ళు తెరిచేగా ఉన్నాయి, ఎదురుగానే ఉన్నావు.

అలాగే మీరు కావాలంటే గమనించండి. స్కూల్లో పాఠాలు వింటూ ఉంటాడు. వీడు ఏ ఇంటి దగ్గరో మనసు పెడతాడు లేకపోతే గ్రౌండ్ లో ఆటల మీద పెడతాడు. ఆ టీచర్ చెప్పింది ఏమీ అర్థం కాదు మరి చెవులు అక్కడే ఉన్నాయి, వింటూనే ఉన్నాయి. అర్థం కాలేదు అంటాడు మళ్ళీ చెప్పండి అంటాడు.

కానీ ఎవరైతే ఆ మనసుని అక్కడే అంటే చెప్పే విషయాలు మీద మనసును కేంద్రీకరిస్తారో వాళ్ళకి బాగా అర్థమవుతుంది. అలాగే చెయ్యి వాడిని కొట్టింది అంటే చేతికేం కోపం లేదు. మనసుకు ఉన్న కోపం చేతితో ఆ పని చేయించింది. కాలితో తన్నాడు అంటే కాలికి కోపం కాదు. కాలితో ఆ పని మనసే చేయించింది అంటే అంతా చేయించేది మనసు. ఇది మీరు తెలుసుకోవాలి.

అందుకే మీరు చూడండి. ఏదైనా మామిడికాయలు బజార్లో కానీ, ఎక్కడో మామిడికాయ చూశారు. చిన్న మామిడికాయలు చూడగానే నోటిలోంచి లాలా జలం ఊరుతుంది, నోరు ఊరుతుంది.

ఇక్కడ విచిత్రం ఏంటంటే మామిడి కాయని కళ్ళు చూసింది కానీ దానికి ప్రతిస్పందన ఎక్కడ నుంచి వచ్చింది అంటే నోట్లో నుంచి వచ్చింది. మామిడికాయని నోరు చూడగలిగిందా? అంటే నోరు చూడలేదు.

నిజంగా మరి కళ్ళు చూస్తే కంట్లో నుంచి నీరు కారాలి, కానీ నోట్లోనుంచి ఊరడం ఏంటి? అంటే కళ్ళ ద్వారా చూసింది 'మనసే', దానికి నోటి ద్వారా ప్రతిస్పందన చూపించింది ఆ "మనసే." రెండు మనసే కాబట్టి ఇక్కడ ఆ రకంగా జరిగింది.

అందుచేత ఇది మనం గుర్తుపెట్టుకోవాలి. అలాగే మరి నాలిక

ఒకటైనా రెండు రకాలుగా మాట్లాడించింది అంటే అది ఆ మనసు యొక్క స్థితి. ఇటువంటి స్థితి ఉండకూడదు అంటే ఖచ్చితంగా ఎవరైనా సరే ఆ మనసును శుద్ధి చేసుకోవాలి. ఎప్పుడైతే మనసును శుద్ధి చేసుకుంటారో మరి అటువంటి మాటలు రావు.

ఆ మనసు శుద్ధంగా, పవిత్రంగా ఉంటే రెండు రకాలుగా మాట్లాడరు. అసలు మీ సమస్యలన్నిటికీ కూడా కారణం చెడు మనసు, మలిన మనసు. అందుచేత మనసును శుద్ధి చేసుకోకపోతే జీవితంలో ఎవరికైనా నష్టమే.

మొదటి నుంచి చెప్పుకుంటున్నాం. ఏ సమస్య తీసుకున్నా, ఏది తీసుకున్నా చివరికి ఎక్కడికి వస్తుంది అంటే మలిన మనసు దగ్గరికే వస్తుంది. మనసు మలినంగా ఉంటేనే ఈ పరిస్థితులన్నీ ఉంటాయి.

మనసు శుద్ధి చేసుకుంటే ఇంకా ఏమీ ఉండవు. మనసు శుద్ధి చేసుకోకుండా ఎవరు ఎన్ని చెప్పినా, ఎన్ని నీతులు చెప్పినా లేకపోతే ఎన్ని ఆరాధనలు చేసినా, ఎన్ని దేవుళ్ళకు మొక్కినా, ఎంతమంది గురువుల కాళ్ళ మీద పడినా ఏం ప్రయోజనం లేదు? మార్చుకోవాల్సింది, మారవలసింది మనసు.

ఆ మనసును శుద్ధి చేసుకునే మార్గమే మనం చేసే "శ్వాస మీద ధ్యాస". ఇంక ఇంతకన్నా ఏమీ లేదు. అందుకే నేను మూడు రోజుల క్లాసులో ఇదే చెప్తూ ఉంటాను. ఇది అర్థం చేసుకుని సాధిస్తే మీ జీవితంలో సక్సెస్ అయిపోతారు. ఇది తప్పా ఎన్ని చేసినా ఏం ప్రయోజనం లేదు.

మీ మనసు మార్చుకోకుండా మీరేదో ఆ లోకవాసులు, ఈ లోకవాసులని అది చేస్తే ఇది వస్తుంది, ఇది చేస్తే అది వస్తుంది అంటే ఏం ప్రయోజనం లేదు. ఎవ్వరైనా సరే మనసును మార్చుకునే ప్రయత్నం చేయాలి. మనసును శుద్ధి చేసుకునే పని చేయాలి. ఆ పని చేస్తే మొత్తం జీవితమే మారిపోతుంది. "మనసు శుద్ధి అయితే బుద్ధి వికసిస్తుంది, వివేకం

ఉదయిస్తుంది, విచక్షణా జ్ఞానం ఏర్పడుతుంది."

అప్పుడు వాళ్ళు తేడాలు తెలుసుకుంటారు, తప్పొప్పులు తెలుసుకుంటారు. తప్పు చేయరు, ఒప్పే చేస్తారు. అధర్మంగా వ్యవహరించరు, ధర్మంగా వ్యవహరిస్తారు. హింసను పాటించరు, అహింసనే పాటిస్తారు. అలాంటి వాళ్ళకి కష్టాలు ఎలా వస్తాయి? పైగా మంచే చేస్తారు. మంచి చేయడం వల్ల భవిష్యత్తు అంతా మంచిగానే ఉంటుంది.

అందుచేత ప్రతీ ఒక్కరు మనసును శుద్ధి చేసుకునే ప్రయత్నం చేయాలి. ఇలా ఎవరైతే చేస్తారో వాళ్ళ జీవితం చాలా బాగుంటుంది. ఎన్నిసార్లు చెప్పినా, ఎంత చెప్పినా చివరికి ఎక్కడ ఉంది అంటే మూలం "మనసు శుద్ధి దగ్గరే ఉంది." మనసుని శుద్ధి చేయాలి అంటే ధ్యానం తప్ప ఇంక వేరే మార్గం లేదు.

ఎవరు చెప్పినా ఇదే చెప్తారు. ఎన్ని పూజలు చేయండి, ఎన్ని తీర్ధయాత్రలు తిరగండి, ఎన్ని చోట్లకు వెళ్ళండి, ఎంతమంది కాళ్ళ మీద పడండి. ఎంత మంది అనుగ్రహం, ఆశీర్వచనాలు తీసుకోండి. మీ మనసుని ఇంకొకడు ఎలా శుద్ధి చేస్తాడు? మీ మనసును మీరే శుద్ధి చేసుకోవాలి. మీ కృషి వల్లే శుద్ధి చేసుకోగలరు.

మనసు శుద్ధి కాకపోతే లాభం లేదని పురాణాల్లో కూడా చెప్తారు. ఈ తీర్థాలని, గుళ్ళని, దర్శనాలని, పుణ్య స్నానాలని ఇవన్నీ చేస్తారు. ఇవన్నీ చేస్తే మనసు ఎక్కడ మారుతుంది? గుణం ఎక్కడ మారుతుంది?

అందుకే మనకు మహాభారతంలో కూడా చెప్తారు. యుద్ధం అయిపోయిన తర్వాత పాండవులు అందరూ కలిసి తీర్తయాత్రలు చేద్దాం అనుకున్నారు. అందరూ ముహూర్తం పెట్టుకొని వెళ్తున్నారు. కృష్ణుడు కూడా ఉంటే బాగుంటుందని కృష్ణుడి దగ్గరికి ధర్మరాజు వెళ్ళి శ్రీ కృష్ణుని రమ్మన్నాడు. శ్రీ కృష్ణుడు నాకు ఖాళీ లేదన్నాడు. ధర్మరాజు బ్రతిమాలాడు. ధర్మరాజు ఎంత

బ్రతిమాలినా కాదన్నాడు.

అలా బ్రతిమాలుతుంటే చివరికి శ్రీ కృష్ణుడు ఏమన్నాడంటే రావడం నా వల్ల కాదు కానీ ఇంకో పని చెప్తాను. నా బదులు నా ప్రతినిధిగా ఒక సొరకాయను నీకు ఇస్తాను. దాన్ని తీసుకెళ్ళి నువ్వు వెళ్ళిన ప్రతిచోటకి దానిని కూడా తీసుకు వెళ్ళు అన్నాడు.

ధర్మరాజు శ్రీ కృష్ణుని ప్రతినిధిగా ఇచ్చాడని దానిని ఒక బంగారపు పళ్ళెంలో పెట్టి ఆయన నెత్తిమీద పెట్టుకొని ఏయే పుణ్యక్షేత్రాలు తిరిగాడో అన్నిటిలోను దానిని కూడా తిప్పాడు. ఏయే నదుల్లో ఆయన మునిగాడో ఆ సొరకాయను కూడా ఆ నదుల్లో ముంచాడు. ఎన్ని గుళ్ళల్లో దర్శనం చేసుకున్నాడో ఆ సొరకాయని దర్శనం చేయించాడు. ఇలా చేసి తిరిగివచ్చి మళ్ళీ కృష్ణుడుకి కనిపించాడు.

అప్పుడు కృష్ణుడు ఇలా చెప్పాడు. తీర్థయాత్రలు చేసి వచ్చినవారు సంతర్పణ చేస్తారు. నువ్వు ఇన్ని పుణ్యక్షేత్రాలు తిప్పావు కదా! మరి ఈ సొరకాయని వండి అందరికీ వడ్డించు అన్నాడు. అలాగే అని ఆయన దానితో పులుసు చేసి వడ్డిస్తే ఆ పులుసు తిన్నవాళ్ళు చాలా చేదుగా ఉందని వదిలేశారు, మా వల్ల కాదు తినలేము అని లేచిపోయారు.

ఎప్పుడైతే అందరూ లేచిపోయారో ధర్మరాజుకి బాధేసింది. మళ్ళీ వెంటనే శ్రీ కృష్ణుడి దగ్గరికి వచ్చాడు. ఏమిటి కృష్ణా! నువ్వు చేసిన పని. అలా చేదు సొరకాయని వండించావు, అందరూ భోజనం చేయకుండా వెళ్ళిపోయారు, ఇదా నువ్వు చేసే పని అని అన్నాడు.

అప్పుడు శ్రీ కృష్ణులవారు అదేంటి? అది ఇంకా చేదుగానే ఉందా? నేను ఏమనుకున్నానంటే ఇన్ని పుణ్యక్షేత్రాల్లో నువ్వు తిప్పడం వల్ల, ఇన్ని దర్శనాలు జరగడం వల్ల, ఇన్ని నదుల్లో స్నానం చేయించడం వల్ల దాని చేదు పోయి ఉంటుందని అనుకున్నాను, ఇంకా చేదు పోలేదా? అని అన్నాడు.

దాని అర్థం ఏమిటి అంటే ఎటువంటి పనులు చేసినా, ఎన్ని చేసినా అంటే మీరు ఎన్ని పుణ్య క్షేత్రాలు తిరిగినా? ఎన్ని నదులలో స్నానాలు చేసినా? ఎన్ని గుళ్ళలో దర్శనాలు చేసినా? మీ మనసు శుద్ధి కాదు. మనసు యొక్క గుణం మారదు. ఆ మనసు శుద్ధి కావాలన్నా, మనసు గుణం మారాలన్నా ఎవరికి వారే ప్రయత్నం చేయాలి. వారి మనసుని వారే మార్చుకోవాలి. అదే మార్గం పత్రిగారు మనకు అందించిన "శ్వాస మీద ధ్యాస" ధ్యానం.

అందుచేత ఆహార నియమాలు పాటిస్తూ ఎవరైతే ధ్యానం చేస్తారో! జీవితాన్ని బాగా మార్చుకోగలుగుతారు, ఇంతకన్నా మించింది ఏదీ లేదు. ఇంకొక దారీ లేదు. ఇది అర్థం చేసుకొని ప్రతీ ఒక్కరూ ధ్యాన సాధన బాగా చేయాలి.

# బుద్ధి వికసింప చేసుకోవాలి

84 లక్షల రకాలలో ఏ జీవిని మీరు గమనించినా అవి ప్రకృతి సహజ సిద్ధంగా జీవిస్తాయి కాని ఒక్క మానవుడే విరుద్ధంగా జీవిస్తాడు. అందుకే మానవుడు ఇన్ని కష్టాలు పడుతున్నాడు. మానవుడు కూడా ప్రకృతి అనుగుణంగా జీవిస్తే ఇన్ని కష్టాలు ఎందుకు వస్తాయి? ప్రకృతి నియమాల ప్రకారం, ప్రకృతి ధర్మాల ప్రకారం జీవిస్తే ఇన్ని కష్టాలు ఎందుకు వస్తాయి?

ప్రపంచంలో పుష్కలమైన ఆహారం ఉంది. ఎందుకంటే నాకు బాగా అవగాహన ఉంది. నాది రైస్ మిల్ వ్యాపారం. 50 ఏళ్ళ క్రితం నేను ఈ వ్యాపారంలోకి వచ్చాను. నేను 50 ఏళ్ళ క్రితం వ్యవసాయం కూడా చేయించేవాడిని.

అప్పుడు ఆహార పదార్థాలు ఇతర దేశాల నుంచి కూడా తెప్పించుకునేవారు. కానీ ప్రకృతిలో ఒక పక్క జనాభా పెరుగుతున్నా కూడా, ఇంకో ప్రక్క ఆహారం కొరత లేకుండా దొరికే ఏర్పాటు ప్రకృతిలోనే చేయబడింది.

అలా దేనికి లోటు ఉంది చెప్పండి? పూర్వం ఆహారానికి ఇబ్బంది పడేవారు, కరువు కాలం అని ఉండేది, కానీ ఇప్పుడు ఆ పరిస్థితి లేదు, ఆహారానికి కొరతలేదు. అంటే ప్రకృతి ఈ జీవులను సృష్టించడమే కాదు, వీటి అవసరాల కోసం ఏది అవసరమో అవన్నీ ఏర్పాటు చేస్తుంది. అది "సృష్టిలో ఉన్నటువంటి గొప్ప ఏర్పాటు."

అందుచేత ప్రకృతికి అనుగుణంగా జీవించాలి. అలా జీవించిన వాడికి ఏ కష్టాలు రావు. ప్రకృతి విరుద్ధంగా అంటే భగవంతునికి విరుద్ధంగా జీవిస్తేనే ఏ కష్టాలైనా.

అందుచేత ఇది ప్రతీ ఒక్కరు తెలుసుకోవాలి. అంతేకాదు మానవుడు ఈ జీవుల్ని తన అవసరాలకు ఉపయోగించుకోవాలి, వాటిని బాగా పోషించాలి, వాటితో స్నేహంగా మెలగాలి. ఈ సృష్టిలో అలా ఒకరికొకరు సహకారం

పొందాలి.

అలాగే వాటి "స్వేచ్ఛని" హరిస్తూ ఎంతో దిగజారి ప్రవర్తిస్తున్నాడు. మరి మానవుడు ఎందుకు జంతువులతో పోల్చబడుతున్నాడు? ఇది మనం తెలుసుకోవాలి. సృష్టి విరుద్ధమైన పనులు చేస్తున్నాడు. ఇంతలా దిగజారి ప్రవర్తిస్తున్నాడు. ఎందుచేతనంటే మానవుడు తనకు ఇవ్వబడిన బుద్ధిని అంటే తెలివిని ఉపయోగించు కోకపోవడం, ఆలోచించగల శక్తి ఉండి ఏమీ ఆలోచించకపోవడం చేస్తున్నాడు.

పైగా మూర్ఖంగా ప్రవర్తించడమే కాదు, అజ్ఞానపు పెద్దలను, సమాజాన్ని అనుకరించడమే మానవుడు దిగజారి ప్రవర్తించడానికి కారణం.

మాంసాహారం ప్రోత్సహిస్తారు, తినకపోతే వాడు తప్పు చేస్తున్నట్టు, వాడు ఇంకా అసలు జీవించలేనట్టు, వాడు ఏ పని చేయలేనట్టు వాడిని భయపెడతారు. ఆ రకంగా వాడికి చిన్నప్పటి నుంచి అలవాటు చేస్తారు. అందుకే ఈ "హింస చేయెద్దు- మాంసం తినొద్దు" అని మీరు ఎవరికైనా చెప్పండి. వెంటనే వాళ్ళు ఏమంటారంటే మరి అందరూ తినేది మాంసమే కదా అంటారు.

మా కుటుంబంలో ఎన్నో తరాల నుంచి తింటున్నారు, తప్పయితే వాళ్ళంతా ఎందుకు తింటారు? అని ఇలా ప్రశ్నిస్తూ ఉంటారు. అంటే వాళ్ళు ఏం చేస్తున్నారో ఆలోచించట్లేదు. తమ బుద్ధి ఉపయోగించట్లేదు. ఎంతసేపు వాళ్ళని, వీళ్ళని అనుకరిస్తున్నాడు. తను చేసేది ఏమిటి? అని ఆలోచిస్తే అర్థమవుతుంది. తాను ఎవరు? తాను చేయవలసింది ఏమిటి? తాను ఇంకా ఎదగాలా? ఇంకా దిగజారాలా? ఆ క్రూర జంతువులా ప్రవర్తించాలా? ఆలోచించాలి.

మానవుడు క్రూరమైనవాడు కాదే, క్రూర మానవుడు కాదే! పులిని క్రూర జంతువు అంటారు. ఆవుని సాధు జంతువు అంటారు. మరి ఒకళ్ళని రక్షించవలసిన మానవుడు భక్షించడం ఏమిటి? అంటే వీడి బుద్ధి ఆ స్థాయికి

ఎదగకపోవడమే! ఎంతసేపు ఆ పెద్దల్ని అనుకరిస్తాడు. ఆలోచిస్తే ఇది అర్థమవుతుంది. అందుకే ఇలా దిగజారి ప్రవర్తిస్తున్నాడు.

మానవుడు ప్రతీ విషయంలో మూఢంగా ఆలోచిస్తూ వస్తున్నాడు అంటే ఏ పనైనా తాను ఆలోచించి మంచి, చెడులు విశ్లేషించి చేసే పని ఎంతో లాభిస్తోంది. కాని తనకు ప్రయోజనం చేకూరుతుందా? లేకపోతే లేదా? తన ఉన్నతికి ఉపకరిస్తుందా? ఆత్మ అయినటువంటి తనకు ఉన్నత స్థితి పొందడానికి ఉపకరిస్తుందా, లేదా? అని చూడడు.

ఎంతసేపు తనకు ప్రయోజనం చేకూరకపోయినా తరతరాల నుంచి ఆచారంగా వస్తుందని ఆచరిస్తూ ఉంటాడు, అందరూ చేస్తున్నారని చేస్తూ ఉంటాడు, ఎవరో డాక్టర్లు, పెద్దలు చెప్పారని చేస్తూ ఉంటాడు కానీ తన బుద్ధిని ఉపయోగించడే! అందుకే జీవితంలో కష్టాలు పాలవుతున్నాడు. అసలు కష్టాలు మానవుడికి ఎందుకు వస్తాయి?

చాలామంది ఏమనుకుంటారంటే కష్టాలు రావడం సహజం అనుకుంటారు. మానవుడు అన్నాక కష్టాలు రాకుండా ఉంటాయా? వయసు పెరిగే కొద్ది కష్టాలు పెరగకుండా ఉంటాయా? ఎవరికైనా కష్టాలు వస్తే వయసు పెరిగింది కదా అంటారు అంటే వయసు పెరిగితే కష్టాలు రావాలని ఉందా? అంటే లేదు. కాని తాను చేసుకున్న హింసాత్మక పాప కర్మల ఫలితమే తనకు వచ్చే కష్టాలు అన్న సంగతి గ్రహించలేకపోతున్నాడు. ఇంత బుద్ధి ఉండి, ఆలోచించే శక్తి ఉండి తెలుసుకోలేకపోతున్నాడు.

ఎంతసేపు తన తెలివిని ధనం సంపాదించి అనుభవించడానికి ప్రయత్నిస్తున్నాడు. తాను అనుభవించడానికి, తాను భోగించడానికి ఎన్ని పాపాలైనా చేస్తున్నాడు. చివరికి జీవితాన్ని దుఃఖమయం చేసుకుంటున్నాడు. చాలా సందర్భాల్లో కొంతమంది పరిస్థితి ఎలా ఉందంటే ఇలాంటి కష్టాలతో నేను బ్రతకలేకపోతున్నాను, ఇలా జీవించేకంటే చావడం మంచిది అని అనుకునే వాళ్ళు కూడా ఎంతోమంది ఉన్నారు.

మరి అలాంటి పరిస్థితి ఎందుకు వచ్చింది? అంటే ఇన్ని కష్టాలకి కారణం ఆలోచించకపోవడమే. ఇది ఆలోచిస్తే ఎందుకు వస్తాయి అంటే చేయకూడని పనులు చేయడమే కదా? ప్రకృతికి విరుద్ధంగా ప్రవర్తించడమే కదా? భగవంతుని నిర్ణయానికి విరుద్ధంగా జీవించడమే కదా? ధర్మాన్ని ఆచరించకపోవడం వల్లే కదా? అందుకే ధర్మాన్ని కాపాడితే అది నిన్ను కాపాడుతుంది అని అంటారు.

"అహింసా పరమో ధర్మః" అంటారు, అంటే హింస చేయకపోవడమే ధర్మం. అందుచేత గుర్తుంచుకోండి మానవుడు తన బుద్ధిని ఉపయోగించాలి. అలా ఉపయోగించినప్పుడే ఉన్నతంగా ప్రవర్తిస్తాడు. నిజంగా బుద్ధిని ఉపయోగించినవాడు దిగజారి ప్రవర్తించడు. మరి బుద్ధిని ఉపయోగించాలన్నా దిగజారి ప్రవర్తించకూడదన్నా, ప్రతి ఒక్కరు "శ్వాస మీద ధ్యాస" వుంచి ధ్యానం చేయాలి.

ధ్యానం చేసే కొద్దీ ప్రతి మానవుడు ఉన్నతంగా ప్రవర్తిస్తాడు. మెల్లిమెల్లిగా మహాత్ముడు అవుతాడు, ఇంకా ఇంకా గొప్పవాడు అవుతాడు, చివరకు పరమాత్ముడు కూడా అవుతాడు. ఏమాత్రం ఇలా సాధన చేసినా, బుద్ధి వికసింప చేసుకున్నా దిగజారి ప్రవర్తించడు.

అందుచేత ప్రతీ ఒక్కరికి నేను చెప్పేది మీ బుద్ధిని వికసింప చేసుకోండి. దానికి "శ్వాస మీద ధ్యాస" వుంచి ధ్యానం చేయండి. అప్పుడు దిగజారి ప్రవర్తించరు, మానవుల్లా జీవిస్తారు. మెల్లిమెల్లిగా మహాత్ములు అవుతారు, గొప్పవాళ్ళు అవుతారు. మరి మీకు ధ్యానం చేస్తే బుద్ధి ఎలా వికసిస్తుంది అన్న సందేహం రావచ్చు?

మీరు చూడండి బుద్ధుడు అంతకుముందు గౌతముడు కానీ ధ్యానం చేశాక బుద్ధి వికసింప చేసుకొని బుద్ధుడు అయ్యాడు. ఆయనే మనకి ఈ "ఆనా పానా సతి" అన్న ఈ మార్గాన్ని మనకు అంటే ప్రపంచానికి ఇచ్చాడు. ఇది చేయండి, నాలా మీరు తయారవుతారు అని, మీ బుద్ధి కూడా వికసిస్తుంది

అని చెప్పారు. ఆయనలా చేయకపోయినా కొద్దిగా చేసినా మీ బుద్ధి కొంచెం వికసిస్తుంది.

మీరు ఆయనలా దైవస్థితి పొందకపోయినా కనీసం రాక్షసుల్లా దిగజారకుండా ఉంటారు, ఆ క్రూర మృగాల్లా ప్రవర్తించకుండా ఉంటారు. చూడండి సాధు జంతువులు అన్నిటికీ వీలైనంత మేలే చేస్తాయి. ఒక ఆవుని తీసుకోండి, ఓ కోడిని తీసుకోండి, ఓ మేకని తీసుకోండి. ఇవన్నీ మానవులకి ఎంత ఉపకారం చేస్తాయి ?

గొర్రెల బొచ్చు రంగులు వేసి శాలువాలుగా చేసి మానవుడు చలి నుంచి కాపాడుకుంటున్నాడు. ఆవు ద్వారా వచ్చిన పాలు, పెరుగు, నెయ్యి వాడుకుంటున్నాడు. ఆవు పేడతో పిడకలు చేసుకుంటున్నాడు. ఇల్లంతా అలుక్కుంటున్నాడు. అలా ఎన్నో రకాలైనటువంటి ఉపయోగకరమైనటువంటి పనులు ఆవు వల్ల పొందుతున్నాడు. ఆవు మూత్రంతో ఎన్నో ఔషధాలు తయారు చేస్తున్నాడు. ఇలాగా ఆవు ఎన్నో రకాలుగా మానవులకు ఉపయోగ పడుతుంది.

మీరు కోడిని చూడండి. కోడి పెంచుకున్న వాళ్ళు మాంసం కోసం పెంచుకుంటారు, కానీ నిజంగా కోడిని పెంచితే చుట్టూ ఉండే పురుగు, పుట్ర మొత్తం తినేస్తుంది. ఏ పురుగు పుట్ర లోపలికి రానివ్వదు. అలాగే చేప కూడా చెరువులో ఉన్నటువంటి రకరకాలైనటు వంటి క్రిమి కీటకాలు అన్నిటిని తిని ఆ చెరువుని ఎంతో శుభ్రంగా ఉంచుతుంది.

అందుచేత చేపలు ఉన్న చెరువులో నీరు ఎంతో శుభ్రంగా ఉంటాయి. మానవుడే ఇంకా ఈ కలుషితం అందులోకి వదిలి ఆ నీటిని పాడు చేస్తాడు. అలా ఏ జీవిని చూసినా సరే ఎంతో ఉపయోగపడుతున్నాయి కానీ మానవుడే వాటికి హాని చేస్తున్నాడు. ఉపయోగపడే వాటికి కూడా హాని చేస్తున్నాడు. అపకారం చేసే క్రూర మృగాలని ఏమీ చేయట్లేదు, కానీ ఉపకారం చేసే సాధు జంతువుల్నే వాడు చాలా క్రూరంగా, ఘోరంగా చంపి భక్షిస్తున్నాడు. వాటి హింసకి కారకుడు అవుతున్నాడు.

అందుచేత గుర్తుపెట్టుకోండి, ప్రతీ ఒక్కరికి ఏమి చెప్తానంటే? ముందు బుద్ధి వికసింప చేసుకోండి. బుద్ధి వికసిస్తే మీ లైఫ్ సక్సెస్ అయినట్టే, అక్కడిదాకా కష్టపడండి అని చెప్తాను. అక్కడి నుంచి ఆ బుద్ధే మిమ్మల్ని నడిపిస్తుంది. మీకు ఏమీ నష్టం కలిగించదు, మీకు అంతా లాభం కలిగించే పనులే చేయిస్తుంది.

కారణం నిర్ణయించేది బుద్ధి అన్న సంగతి తెలుసుకోండి. ప్రతి ఒక్కరు ప్రతీ విషయంలో ఏ పని చేయాలి, ఏ పని చేయకూడదు, ఏది కొనాలి, ఏది కొనకూడదు ఇవన్నీ ఆలోచిస్తూ ఉంటారు అంటే సంకల్ప వికల్పాలు చేస్తూ ఉంటారు.

అక్కడికి వెళ్దామా? వెళ్ళొద్దా? లేకపోతే అవి చేద్దామా? చేయొద్దా? ఇటువంటి సందర్భాల్లో నిర్ణయించేది ఎవరు? అంటే బుద్ధి. బుద్ధి బాగా వికసించి ఉంటే గనుక సరైన నిర్ణయం తీసుకుంటుంది. బుద్ధి వికసించకపోతే సరికాని నిర్ణయాలు తీసుకుంటుంది అంటే మానవుడి జీవన విధానం దేన్ని బట్టి ఉంది అంటే బుద్ధిని బట్టే ఉంది.

అందుచేత ఎవరైనా సరే ఫస్ట్ బుద్ధిని వికసింపచేసుకునే ప్రయత్నం చేయాలి. బుద్ధి వెంటనే చెప్పేస్తుంది. వికసించిన బుద్ధి నీకు ఇది తప్పు అంటుంది, ఇది అధర్మం అంటుంది, ఇది సృష్టి విరుద్ధం అని చెప్తుంది, ఇది నువ్వు చేయవలసిన పని కాదని చెప్తుంది. అలా ప్రతీ విషయంలో బుద్ధి మిమ్మల్ని సరైన విధంగా నడిపించే ప్రయత్నం చేస్తుంది.

అందుచేతే నేను మొట్టమొదట దానిమీదే ఎక్కువ దృష్టి పెడతాను. మిగతావన్నీ ఇప్పుడెందుకు? అసలు బుద్ధి వికసింప చేసుకోకుండా మీరు ఏం చేసినా దండుగే. చాలామంది ఏదో మూడో కన్నో, లేకపోతే ఏదో సూక్ష్మ శరీరయానమో, గత జన్మలో, ఏదో మాస్టర్లో ఇవన్నీ అంటూ ఉంటారు. అవన్నీ బుద్ధి స్థితి దాటిన తర్వాత పొందేవి. అవి లేవని నేను అనటం లేదు.

అసలు బుద్ధే వికసించకపోతే ఆ స్థితికి ఎక్కడ వెళ్తారు? మరి బుద్ధి

వికసించాలి అంటే గుర్తుపెట్టుకోండి  మనసు శుద్ధి కావాలి, మనసు శుద్ధి కానిదే బుద్ధి వికసించదు.  మనసు శుద్ధి ఎలా అవుతుంది?  రెండే నేను చెప్తూ ఉంటాను,  పత్రిగారు చెప్పినవే చెప్తాను.  ఏమిటి అంటే? తీవ్ర ధ్యాన సాధన, సాత్వికమైన శాకాహారం.

తీవ్ర ధ్యాన సాధన అంటే కొంతమందికి గంటలు గంటలు చేయడమేమో అనుకుంటారు. కాదు కాదు, గంటలు గంటలు ధ్యాన స్థితిలో ఉండాలి అంటే ఆలోచనలు లేని స్థితిలో ఉండాలి అంటే మనసు పని చేయని స్థితిలో ఉండాలి.

మీరు కళ్ళు మూసుకుని ఏ పాటలో పెట్టుకొని, ఎవరో మాట్లాడు తుంటే, ఆ మాటలు పెట్టుకొని మీరు కళ్ళు మూసుకొని ఉంటే మీ మనసు పనిచేస్తుంది.  అది ధ్యానం కాదు, అక్కడ మీకేమి శక్తి రాదు,  మీరు ఎన్నాళ్ళు కూర్చున్నా మీ బుద్ధి వికసించదు, ఉపయోగం లేదు, మీరేమీ ఎదగరు, అక్కడే ఉంటారు.

అందుచేత ఏమీ లేకుండా శ్వాసను గమనించండి.  మీకు ఆలోచనలు వచ్చినప్పుడు కట్ చేసి శ్వాసను గమనించండి.  అలా గమనిస్తూ గమనిస్తూ ఉంటే ఆలోచన లేని, మనసు పనిచేయని స్థితికి మీరు వెళ్తారు.  ఎప్పుడైతే మనసు పని చేయదో ఆ స్థితిలో మీరు కూర్చుంటే అపారమైన శక్తి మీకు వస్తుంది.  ఎంతసేపు కూర్చుంటే అంత శక్తి మీకు వస్తుంది.

అక్కడ మెల్లి మెల్లిగా మీ మనసులో పరివర్తన కలుగుతూ ఉంటుంది. మీలో ఉన్నటువంటి, మనసులో ఉన్నటువంటి ఆ చెడు అంతా పోతుంది, ఆ దోషాలన్నీ పోతాయి.  మనసు శుద్ధి అవుతుంది.  ఎప్పుడైతే మనసు శుద్ధి అవుతుందో అప్పుడే బుద్ధి వికసిస్తుంది.  "మనసు అశుద్ధంగా ఉంటే మీ బుద్ధి మొగ్గలా ఉంటుంది.  మనసు శుద్ధి అయితే బుద్ధి పుష్పంలా వికసిస్తుంది."

పుష్పం వికసిస్తే పరిమళాలు ఎలా వెదజల్లుతుందో, ఎంత చూడడానికి ముచ్చటగా ఉంటుందో అలాగే బుద్ధి వికసిస్తే పనులు అంత

బాగుంటాయి. అందరూ మెచ్చుకునే విధంగా ఉంటాయి. మొగ్గలా ఉంటే అది అంత ఆకర్షణ ఉండదు, వాటిలో దానిలోనుంచి పరిమళాలు రావు. అలా బుద్ధి వికసించకపోతే విరుద్ధమైన పనులు చేస్తాడు, ఏంటి వెధవ! అలాంటి పనులు చేస్తాడని అందరూ విమర్శిస్తారు.

అందుచేత బుద్ధి మనం వికసింపచేసుకోవాలి. దానికి సాత్వికమైన శాకాహారం తీసుకోవాలి. సాత్వికమైన శాకాహారం అంటే మరి తమోగుణ ప్రధానమైన, రజోగుణం ప్రధానమైన ఆహారాలు మానేయాలి. మరి రజోగుణ ప్రధానమైన ఆహారాలు ఏమిటి? అంటే మాంసాహారం, కోడిగుడ్లు. అంతేకాదు శాకాహారంలో మనం తీసుకునే వెల్లుల్లిపాయ. ఇవి మానేయవలసిందే.

అలాగే తమోగుణ ప్రధానమైన ఆహారాలు ఏమిటి అంటే "చల్లారిపోయిన, పాసిపోయినా, నిలవఉన్న, పులిసిపోయిన అంటే పులిసిన మజ్జిగ. కొంచెం పుల్లగా ఉంటే ఉప్పు కలుపుకొని తాగేస్తూ ఉంటారు. కానీ ఉప్పు కలుపుకొని తాగేది పని చేయదు, గుర్తుపెట్టుకోండి.

మీరు తాగగలిగితే అది కమ్మగా ఉంటేనే తీసుకోండి. పొద్దున్న ఉన్నదాన్ని తీసుకెళ్ళి రాత్రి తాగితే అది పులిసిపోతుంది. ఎప్పుడైతే అది పులిసిందో మీరు ఎంత మీ మనసు శుద్ధి అయినా మళ్ళీ మలినమై పోయి తమోగుణంలోకి వచ్చేస్తారు.

వండి ఫ్రిడ్జ్లో ఉంచినది ఏదీ తినకండి, సరిపడా చేసుకోండి. ఏ పూటకాపూట వండుకోండి. మీరు ఎక్కువ ఇన్ని రకాలు చేసుకోలేకపోతే కొన్ని రకాలే చేసుకోండి. ఒక రకమే తినండి. అంతేకానీ నాలుగు రకాలు చేసి నిలవుంచుకుని మర్నాడు తినడము కాదు, చల్లారిపోయింది ఏదీ తీసుకో కూడదు. ఇలా కొన్ని నియమాలు పాటించాలి.

జ్ఞాన మార్గంలోకి వచ్చిన వాళ్ళు మీరు ఈ నియమాలు పాటిస్తే మీకు తెలియకుండానే మీ బుద్ధి వికసిస్తుంది. అద్భుతంగా బుద్ధి వికసిస్తే ఆటోమేటిక్ గా మీరు ఎన్నో మంచి పనులు చేస్తారు. ప్రకృతి సహజ సిద్ధంగా

జీవిస్తారు, ప్రకృతి విరుద్ధమైన పనులు చేయరు. మీరు దిగజారి ప్రవర్తించరు.

అన్ని సవ్యంగా చేస్తారు, చూసేవాళ్ళు మీ పనులు మెచ్చుకుంటారు. బుద్ధి ఉన్నవాడు చేసే పనులు మెచ్చుకుంటారు, బుద్ధి లేకపోతే ఎవరు మెచ్చుకోరు. విరుద్ధంగా చేస్తారు, ధర్మ విరుద్ధంగా చేస్తారు. అందుచేత గుర్తుంచుకోండి, ప్రతి ఒక్కరు ఇవన్నీ అర్థం చేసుకోవాలి.

మీరు మానవులు, జంతువులు కాదు. మీ ప్రవర్తన జంతువులా ఉండకూడదు. మానవుడిలా ఉండాలి. సహజ సిద్ధంగా ఉండాలి. ఇంకా ఎదిగి గొప్పవాడిగా ఉండాలి కానీ దిగజారకూడదు. జంతువుల స్థాయి నుంచి పైకి వచ్చాం, ఇంకొంచెం పైకి వెళ్ళాలి. అంతేగాని వెనక్కి వెళ్ళడం కాదు.

అందుచేత ఎంత “శ్వాస మీద ధ్యాస” పెట్టి ధ్యానం చేస్తే అంత ఎదుగుతారు. ఏవో లాభాలు కాదు. మీ ప్రవర్తన మారితే అన్నీ లాభాలే. ప్రవర్తన మారకపోతే ఏదో ఇప్పుడు ఒక కష్టంలో నుంచి బయటపడినా మళ్ళీ కష్టాలు వస్తాయి, ఒక సమస్యలో నుంచి బయటపడినా మళ్ళీ సమస్యలు వస్తాయి, ఏం పరిష్కారం కాదు.

పరిష్కారం ఏది అంటే మీ బుద్ధి వికసింప చేసుకోవడమే పరిష్కారం, బుద్ధుడిలా తయారవ్వడమే పరిష్కారం. పత్రిగారు కూడా అంటారు కదా! ప్రపంచంలో ప్రతీ ఒక్కరిని బుద్ధుడ్ని చేసేదాకా నేను భూమిని వదిలిపెట్టను అంటారు అంటే దాన్ని బట్టి అర్థం చేసుకోండి. ప్రతీఒక్కరు బుద్ధి సంపాదించాలి, అదే ప్రతి ఒక్కరి యొక్క ఆశయం.

# Tatavarthy Raghavarao Sir Books in English

| | | |
|---|---|---|
| 1. | Life Science (Part-I) | Rs.120 |
| 2. | Why is Guiding Not Meditation ? | Rs.100 |
| 3. | Which is the right meditation ? | Rs.100 |
| 4. | Die before death! | Rs.120 |
| 5. | The Law of Karma | Rs.100 |
| 6. | Losses caused by Desires | Rs.100 |
| 7. | Benefits of knowing what happens after death | Rs.100 |
| 8. | What is Meditation? | Rs.80 |
| 9. | True Path | Rs.80 |
| 10. | Why soul-knowledge ? | Rs.70 |
| 11. | What comes after death ? | Rs.70 |
| 12. | Learnings through the male and female births | Rs.70 |
| 13. | Who are Soul-murderes? | Rs.70 |
| 14. | How to improve Financial Status ? | Rs.60 |
| 15. | Wisdom is attained only through Meditation | Rs.60 |
| 16. | Brahma Jnan | Rs.60 |
| 17. | What is Intention? | Rs.50 |
| 18. | Why is this life? | Rs.50 |
| 19. | Shankaracharya's Jagrata panchakam | Rs.50 |
| 20. | Vegetarian Food Is Human Food | Rs.50 |
| 21. | Brahman means? | Rs.50 |
| 22. | How to become a master? | Rs.50 |
| 23. | How to become a champion ? | Rs.50 |
| 24. | Truth | Rs.50 |
| 25. | Three types of lives | Rs.50 |
| 26. | Are we residents of this world or the other world? | Rs.40 |
| 27. | Meditation for the Development of Students | Rs.40 |
| 28. | Non violence and vegetarianism | Rs.40 |

| | |
|---|---|
| REBIRTH (Tatavarthy Rajya Lakshmi) | Rs.150 |
| What is Ignorance (Avidya) ? | Rs.70 |

# తేటవర్తి వీరరాఘవరావు గారి రచనలు

1) జీవితశాస్త్రం (మొదటి భాగం) - రూ.130/-
2) జీవితశాస్త్రం (రెండవ భాగం) - రూ.130/-
3) జీవిత సత్యాలు - రూ.130/-
4) సత్యమార్గం - రూ.160/-
5) ధ్యాన శక్తి - రూ.130/-
6) ధ్యాన శాస్త్రం - రూ.130/-
7) ఆత్మ శాస్త్రం - రూ.120/-
8) మరణించకముందే మరణించాలి - రూ.130/-
9) భగవద్గీతా సారం - శ్రీ కృష్ణ సందేశం- రూ.120/-
10) "గైడింగ్" ధ్యానం ఎందుకు కాదు? - రూ.120/-
11) గీతాసందేశం - రూ.120/-
12) ఉపమాన ధ్యాన సందేశాలు -రూ.110/-
13) జీవిత సూక్ష్మాలు - రూ.100/-
14) భగవంతుడంటే - రూ.100/-
15) తెలుసుకోండి - రూ.100/-
16) మెహర్‌బాబా సందేశాలు - రూ.100/-
17) మరణం తర్వాత జరిగేది తెలుసుకుంటే కలిగే లాభాలు- రూ.100/-
18) పత్రీజీ చెప్పిన శ్వాస మీద ధ్యాసా? పత్రీజీ చేయించిన మ్యూజిక్ మీద ధ్యాసా? ఏది సరైన ధ్యానం?- రూ.100/-
19) కోరికల వల్ల నష్టాలు - రూ.100/-
20) శంకరాచార్యుల వారి జ్ఞాన సందేశాలు- రూ.100
21) కఠోపనిషత్తు - రూ.90/-
22) ఉపమాన జ్ఞాన సందేశాలు-రూ.90/-
23) కర్మ సిద్ధాంతం - రూ.80/-
24) ధ్యానమంటే ? - రూ.80/-
25) త్రివిధాలు - రూ.80/-
26) ఉత్తమ పురుషుడు - రూ.80/-
27) మనసు-1 - రూ.80/-
28) మనసు-2 - రూ.80/-
29) శాస్త్రాల అర్థం-అంతరార్థం - రూ.70/-
30) ఆత్మజ్ఞానం ఎందుకు? - రూ.70/-
31) జ్ఞాన జ్యోతి - రూ.70/-
32) జ్ఞాన కుసుమాలు - రూ.70/-
33) మరణం తర్వాత కూడా వచ్చేవి - రూ.70/-
34) షిరిడీ సాయి సందేశాలు - రూ.70/-
35) విద్యార్థుల వికాసానికి ధ్యాన విద్య- రూ.70/-
36) బుద్ధుని సందేశాలు - రూ.70/-
37) భూతదయే దైవత్వం - రూ.70/-
38) ఆత్మహంతకులంటే ఎవరు?- రూ.70/-
39) స్త్రీ జన్మల్లో నేర్చుకునేవి, పురుష జన్మల్లో నేర్చుకునేవి - రూ.70/-
40) ధర్మ సూక్ష్మాలు - రూ.70/-
41) ఆశ్చర్యకరమైన విషయాలు -రూ.70/-
42) మానవునిలోని చెడు -రూ.70/-
43) మేడమ్ బ్లావెట్స్కీ సందేశాలు -రూ.70/-
44) చివటం అమ్మవారి సందేశాలు - రూ.70/-
45) మోక్షం అంటే? - రూ.70/-
46) కబీరు సందేశాలు-1 -రూ.70/-
47) కబీరు సందేశాలు-2 -రూ.60/-
48) దుఃఖ నివారణామార్గం - రూ.60/-
49) బ్రహ్మజ్ఞానం - రూ.60/-
50) ధ్యానం (పత్రీజీ) - రూ.60/-
51) ధ్యానం వల్లనే జ్ఞానం - రూ.60/-
52) అతీంద్రియ శక్తులు - రూ.60/-
53) ఆలోచించండి - రూ.60/-
54) నిర్వాణ మార్గం - రూ.60/-
55) ధ్యానులకు సూచనలు - రూ.60/-
56) యోగీశ్వరుల సందేశాలు - రూ.60/-
57) మాణిక్యేశ్వరి మాత సందేశాలు-1 - రూ.60/-
58) మాణిక్యేశ్వరి మాత సందేశాలు-2 - రూ.50/-
58) మాస్టర్‌గా ఎదగాలంటే? -రూ.50/-
60) భగవంతుని ఇష్టులవ్వాలంటే-రూ.50/-
61) సంకల్పమంటే? - రూ.50/-
62) ఈ జీవితం ఎందుకు? - రూ.50/-
63) ఆశ్చర్యం... ఆశ్చర్యం - రూ.50/-
64) మూడురకాల భవిష్యత్తులు -రూ.50/-
65) అరిహంత్ - రూ.50/-
66) బుద్ధి వికసించిన వారి ప్రవర్తన - రూ.50/-
67) భార్యభర్తలు గొడవలు పడకూడదంటే - రూ.40/-
68) విదురుని సందేశాలు -రూ.40/-
69) మూడురకాల జీవితాలు -రూ.40/-
70) ఆర్థిక పరిస్థితి పెంచుకోవాలంటే- రూ.40/-
71) ఛాంపియన్ అవ్వాలంటే? -రూ.40/-
72) బ్రహ్మం అంటే? -రూ.40/-
73) శంకరాచార్యుల వారి జాగ్రత పంచకం -రూ.40/-
74) శంకరాచార్యుల వారి నిర్వాణ షట్కం -రూ.40/-
75) మహాత్ముల సందేశాలు - రూ.40/-
76) సత్యం - రూ.40/-
77) చక్రాలు - రూ.40/-
78) గురువును గుర్తించడం ఎలా? - రూ.40/-
79) భాగవత సన్నివేశాల అంతరార్థం- రూ.40/-
80) మౌన ధ్యానం - రూ.40/-
81) మనం ఇహలోకవాసులమా? పరలోకవాసులమా? -రూ.20/-
82) శాకాహారమే మానవాహారం - రూ.15/-
83) అహింస మరియు శాఖాహారం- రూ.15/-



ఏదైనా సమస్య నుంచి మీరు బయట పడాలన్నా, పరిష్కరించు కోవాలన్నా ముందు మీరు మీ బుద్ధి వికసింప చేసుకోవాలి. బుద్ధి వికసించ కుండా మీరు ఏ సమస్యలో నుంచి బయటపడలేరు.

అసలు సమస్యలు ఎందుకు వస్తున్నాయి? అనే ప్రశ్న వేసుకోవాలి. సమస్యలు ఇంతకు ముందు మీరు చేసుకున్న కర్మలని బట్టి వస్తాయి. చెడు కర్మలు, పాపకర్మలు చేస్తూ అధర్మంగా ప్రవర్తిస్తే, కష్టాలు, సమస్యలు వస్తాయి. మనసు మంచిగా మారాలి అంటే రెండు పనులు చేయాలి అవి? **1.**శ్వాస మీద ధ్యాస ఉంచి తీవ్ర ధ్యాన సాధన చేయాలి. **2.**సాత్వికమైన శాకాహారం తీసుకోవాలి. రెండూ చేస్తే కొన్ని నెలల్లో మనసులో ఉన్న చెడు అంతా పూర్తిగా పోయి మనసు శుద్ధమవుతుంది.

“బుద్ధి ఉన్న వారి యొక్క ప్రవర్తన ఎలా ఉంటుంది?” అన్న దానికి కొన్ని విషయాలు చెప్పుకుందాం. ఏది తప్పు? ఏది ఒప్పు? అన్నది బుద్ధి ఉన్నవాడికి తెలుస్తుంది. ఉదయం నుంచి రాత్రి దాకా మీరు చేసే పనులు ఎన్నో ఉంటాయి. చేయవలసినవి ఏమిటో బుద్ధి ఉన్నవాడికి బాగా తెలుస్తుంది, ఆ పనే చేస్తాడు. అంతేకాదు ఏది తప్పు - ఏది ఒప్పు, ఏది అన్యాయము - ఏది న్యాయము అన్న విచక్షణా జ్ఞానం ఉంటుంది. అంతేకాదు ఏది ధర్మం- ఏది అధర్మము, ఏది నీతి - ఏది అవినీతి అన్నది బాగా అర్థమవుతుంది. అందుచేత చేయకూడనివి చేయడు, చేయవలసింది మాత్రమే చేస్తాడు.

- బ్రహ్మర్షి తటవర్తి వీర రాఘవరావు

రూ.**50/-**

**తటవర్తి వీరరాఘవరావు, రాజ్యలక్ష్మి గార్ల పుస్తకములు**

**వెబ్‌సైట్ నుండి డౌన్‌లోడ్ చేసుకొనుటకు**

**ఈ QR codesను google lens లో స్కాన్ చేయండి.**

| Telugu Books | English Books | Hindi Books | Kannada Books | Tamil Books |
|---|---|---|---|---|